# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 354, | పేజీలు -12 | మంగళవారం - 28 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


# ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు..

## కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వం..!

- కాంగ్రెస్ పాలన అనేది బీజేపీతో కుమ్మక్కై నడుస్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మైనార్టీలను మోసం చేసింది
- 'మైనార్టీ డిక్లరేషన్' పేరుతో కాంగ్రెస్ మైనారిటీలను మోసం చేసింది
- మైనార్టీల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి మాట తప్పింది
- బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శిస్తారు.. కానీ, ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే.. ఆయన సైలెంట్‌గా ఎందుకు ఉన్నారు?



హైదరాబాద్: శంషాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ మైనార్టీ నేతల సమావేశంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలన అనేది బీజేపీతో కుమ్మక్కై నడుస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మైనార్టీలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. 'మైనార్టీ డిక్లరేషన్' పేరుతో కాంగ్రెస్ మైనారిటీలను మోసం చేసింది. మైనార్టీల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనను సమర్థించుకుంటూ.. మేం కూడా కొన్ని పొరపాట్లు చేసి ఉండొచ్చు, కానీ భారతదేశంలో మైనార్టీల కోసం కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ మాత్రం చెప్పరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, మిగతా.. 2లో

### రైతులకు నష్టం జరగకుండా

# పంటలు కొనుగోలు చేయాలి



హైదరాబాద్: తెలంగాణకు వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో సాయంత్రం కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించనున్నారు.

**రైతులు తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలి: తుమ్మల**

పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు. అంతకు మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారా..

## పరిపాలన సౌలభ్యం కోసమే మార్పులు: మంత్రి పొంగులేటి

**చెల్లింపులలో మార్పులు ఇలా!**

మూడో దశ చెల్లింపులలో స్వల్ప మార్పులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇస్తున్న బిల్లుల చెల్లింపు విధానంలో స్వల్ప మార్పులు చేసింది. ఇక ఈ విషయాన్ని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ళ పథకం చెల్లింపులో స్వల్ప మార్పులు

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లింక్ చేయడంతో ఈ మార్పులు చేయవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలను, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మాణం చేసేందుకు కేంద్రం అనుమతించిన కారణంగా ఈ మార్పులు చేయాల్సిన మిగతా.. 2లో

## గెలిస్తే అనుమానం వస్తుందని బీహార్‌లో బీజేపీ గెలవదు: కేఏ పాల్

బీజేపీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీని గెలిపిస్తుందన్న పాల్




ఈవీఎం ఉన్నంత వరకు బీజేపీయే అధికారంలో ఉంటుందని వ్యాఖ్య

బ్యాలెట్ వధానం కోసం తాము పోరాడుతున్నామన్న కేఏ పాల్

## 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్... అన్ని రాష్ట్రాలకు నోటీసులు

'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ

మోసాలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ వివరాలు సమర్పించాలని ఆదేశం




ఇది దేశవ్యాప్త కుంభకోణం.. దర్యాప్తు సీబీఐకి అప్పగించేందుకు మొగ్గు

ఈ మోసాల వెనుక మయన్మార్, థాయ్‌లాండ్ ముఠాలు ఉన్నాయని వెల్లడి




## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం: జ్ఞానేశ్ కుమార్




దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటిగ్రేటెడ్ రివిజన్ - ఎస్ఐఆర్) ఫేజ్‌వన్ విజయవంతంగా ముగిసింది

1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు

21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం

బిహార్‌లో 7.5కోట్ల మంది ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తయ్యింది

బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు

# 'మొంథా'

## తుపాను బాధితులకు రూ.3 వేలు, 25 కిలోల బియ్యం: చంద్రబాబు ఆదేశాలు

- మంత్రి నారా లోకేశ్ కు కీలక బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు
- బంగాళాఖాతంలో మొంథా తుపాను
- ఏపీ తీరం దిశగా పయనం
- సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- పీఎంవో కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతలు లోకేశ్ కు అప్పగింత



అమరావతి: మొంథా తుఫాన్ రూపంలో ముంచుకొస్తున్న పెను విపత్తును ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా రాష్ట్రం వైపు వేగంగా కదులుతున్న 'మొంథా' తుపాను నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుపాను సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, ప్రజలకు అండగా నిలవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. తుపాను కారణంగా ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3,000 అందించాలని ఆదేశించారు. దీంతో పాటు, ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వైద్య శిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం మనం చేపడుతున్న సహాయక చర్యలు భవిష్యత్తులో వచ్చే తుపానులను ఎదుర్కోవడానికి ఒక రోల్ మోడల్‌గా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

చేపట్టే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. తుపాను సహాయక చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)తో సమన్వయం చేసుకునే గురుతర బాధ్యతను లోకేశ్‌కు కేటాయించారు. కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు రాబట్టడం, రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రానికి నివేదించడం మిగతా.. 2లో

# 'మొంథా' ముంచుకొస్తోంది...

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రానికి నివేదించడం వంటి అంశాలను లోకేశ్ పర్యవేక్షించనున్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి సమన్వయం చేయనున్నారు.

### గంట గంటకూ ప్రజలకు సమాచారం

సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుపానుపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను సమయంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదని, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ కదలికలు, తాజా పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ ఒక బులిటెన్ విడుదల చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సమాచార వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు శాటిలైట్ ఫోన్లు వాడాలని, అవసరమైన చోట ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే, పవర్ బ్యాకప్ కోసం 3,211 జెనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.

### అతి భారీ వర్షాలకు అవకాశం

ప్రస్తుతం కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న మొంథా తుపాను, గంటకు 16 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోందని అధికారులు సీఎంకు వివరించారు. దీని ప్రభావంతో ఇప్పటికే కోస్తాంధ్రలో వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. మంగళవారం రాత్రికి తుపాను తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించామని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించామని తెలిపారు.

అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు దెబ్బతిన్నా, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలినా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం, సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. తుఫాన్ అనంతరం పారిశుధ్య లోపంతో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతల కోసం 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచాలని, అన్ని పీహెచ్‌సీల్లో యాంటీ స్నేక్ వెనోమ్, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్లు ఉండేలా చూడాలన్నారు. పంట నష్టం జరగకుండా రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేయాలని, పశుసంపదను కాపాడాలని చెప్పారు. గతంలో వచ్చిన తిత్లీ, హుద్‌హుద్ వంటి తుపాన్ల అనుభవాన్ని పాఠంగా తీసుకుని పనిచేయాలని అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారా..

మొదటి పేజి తరువాయి

ఈ మార్పులు చేయాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే మార్పులు: మంత్రి పొంగులేటి

లబ్ధిదారులకు చెల్లింపులలో చోటు చేసుకున్న ఈ స్వల్ప మార్పులు కేవలం లబ్ధిదారుల షెడ్యూల్ కు మాత్రమే పరిమితం అవుతాయని 5 లక్షల రూపాయలు చెల్లింపులు మాత్రం ఎటువంటి మార్పు ఉండదని మంత్రి వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసమే ఈ మార్పులు చేసినట్టు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

మూడో దశ చెల్లింపులలో స్వల్ప మార్పులు

ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా మొదటి, రెండో దశలు పూర్తయిన తర్వాత లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, ఈ రెండు దశలో చెల్లింపులను ఎటువంటి మార్పు ఉండదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మూడవ దశలో ఇచ్చే రెండు లక్షల రూపాయలను ఒక లక్ష అరవై వేల రూపాయలకు తగ్గించి మిగిలిన మొత్తాన్ని తర్వాతి దశల్లో జమ చేస్తామని పొంగులేటి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్

ఈ మార్పులను గమనించి లబ్ధిదారులు అందరు సహకరించాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, వారికి ఏవైనా ఇబ్బందులు ఉంటే, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసింది. ఆదివారం మినహా మిగతా అన్ని రోజుల్లో 18005995991టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసే లబ్ధిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొంది.

కాల్ సెంటర్ కు ఫిర్యాదులు ఇలా

కాల్ సెంటర్ ఏర్పాటు చేసిన తర్వాత నెల రోజుల్లోనే 14,950 ఫిర్యాదులు అందగా, ఫిర్యాదులలో ఎక్కువ శాతం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు చేసుకున్న మార్పులను అర్థం చేసుకొని లబ్ధిదారులు సహకరించాలని ప్రభుత్వం కోరుతోంది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం
# టఫ్ ఫైట్ లో గెలిచేది ఎవరు?

హైదరాబాద్: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారం హోరా హోరీగా సాగుతుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రధాన పార్టీల నేతలు నువ్వా నేనా అన్నట్టు ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రధానపార్టీలు- కాంగ్రెస్, బిజేపీ,బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల నాయకులు నియోయజక వర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

ప్రచారం వేగవంతం చేసేలా ప్లాన్ చేసిన కాంగ్రెస్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ యూసఫ్ గూడా డివిజన్ ముఖ్యనాయకుల సమావేశాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు శాసనసభ్యులు డివిజన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్ సహా పలువురు హాజరయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని వేగవంతం చేసేలా కార్యాచరణ ను చర్చించినట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో సీతక్క

కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని, స్థానిక కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలనీ చర్చించినట్లు, పోలింగ్ శాతం పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.కాగా ఈ ఉదయం మంత్రి సీతక్క నగరంలోని కృష్ణ కాంత్ పార్కులో మార్నింగ్ వాకర్స్ ను కలిసి ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. స్థానిక వీధి వ్యాపారులతో ముచ్చటించారు.

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికకు బీజేపీ సమావేశం

ఇలా ఉండగా,బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు %చీ% రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు , వేముల అశోక్,. చంద్రశేఖర్ జి ఇంకా పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ గెలుపు 2028 లో బిజెపి ప్రభుత్వానికి నాంది

జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు జూబ్లీహిల్స్ గెలుపు 2028 లో బిజెపి ప్రభుత్వానికి నాంది అవుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు బిజెపికి ఓటు వేయకపోతే , మజ్లిస్ కు 8 సీట్లు అవుతాయన్నారు.

ఎంఐఎం ను ఆపాలి అంటే బిజెపిని గెలిపించాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్లో ఎంఐఎం ను ఆపాలి అంటే బిజెపిని గెలిపించాలని, ఆ ఆలోచన ప్రజలకు కూడా వచ్చిందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ లో బిజెపికి విజయ అవకాశాలు పెరుగుతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ టు బి ఆర్ ఎస్ కానీ, కాంగ్రెస్ కానీ చేసింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు

ఆటోలో ప్రయాణించి ఎన్నికల ప్రచారం చేసిన కేటీఆర్

మరోవైపు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, సీనియర్ నాయకుడు హరీష్ రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారాన్ని సాగిస్తున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ నుంచి ఆ పార్టీ కార్యాలయం వరకు ఆటోలో ప్రయాణించి పార్టీ అభ్యర్థి కోసం ఎన్నికల ప్రచారం చేశారు.

టఫ్ ఫైట్ లో ఎవరికి ప్రజలు పట్టం కడతారో

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అడుగడుగున వైఫల్యాల పాలన అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి అన్ని పార్టీలు తమదైన పంథాలో త్వరలో దూకుడు చూపిస్తున్న క్రమంలో టఫ్ ఫైట్ లో ఎవరికి ప్రజలు పట్టం కడతారు అన్నది తెలియాల్సి ఉంది.

# ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు..

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వైఖరిలో వైరుధ్యాన్ని కేటీఆర్ ఎత్తిచూపారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శిస్తారు.. కానీ, ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే.. ఆయన సైలెంట్‌గా ఎందుకు ఉన్నారు? హైడ్రా గురించి కూడా రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని నిలదీశారు. రేవంత్ రెడ్డి, బీజేపీ పార్టీ మధ్య రహస్య ఒప్పందం ఉందని కేటీఆర్ పరోక్షంగా ఆరోపించారు. "చౌకీదార్ చోర్" అని రాహుల్ అంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతారని అన్నారు. అలాగే సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు మోడీ జేబు సంస్థలని.. రాహుల్ విమర్శిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తారని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయి.. దానికి బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతకు లాభం చేకూరుస్తారని మంది పడ్డారు. అలాగే ప్రధాని మోడీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని.. బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని ఇది అంటూ పేర్కొన్నారు. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వం అని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే మైనార్టీ నేతలకు కాంగ్రెస్‌లో జరుగుతున్న అన్యాయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలో కూడా ఒక్క మైనార్టీ నాయకుడిని కూడా ఎన్నుకోలేదు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా..? అని ప్రశ్నించారు. ముఖ్యంగా అజారుద్దీన్ విషయంలో.. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే, ఇక్కడ అజారుద్దీన్‌నే కట్ చేసేశారు రేవంత్ రెడ్డి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఈ సమయంలో ఇటువంటి ప్రచారాలా?

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను 'మొంథా' తుపాను సమీపిస్తున్న వేళ, సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విపత్తు సమయంలో ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని ఆయన హెచ్చరించారు. నేడు రాత్రి మొంథా తుపాను రాష్ట్ర తీరాన్ని దాటనుందన్న నేపథ్యంలో, కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే తుపాను ప్రభావం తీవ్రంగా ఉందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విపత్తు సమయంలో ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని ఆయన హెచ్చరించారు. నేడు రాత్రి మొంథా తుపాను రాష్ట్ర తీరాన్ని దాటనుందన్న నేపథ్యంలో, కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే తుపాను ప్రభావం తీవ్రంగా ఉందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం కాకినాడలో వాతావరణం ప్రశాంతంగానే ఉందని ఆయన స్పష్టం చేశారు. తుపాను పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని, కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ పోలీసుల అధికారిక సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని సూచించారు. ఆయా ఖాతాల ద్వారా వెలువడే సమాచారం, సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్కర సమయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వదంతులను వ్యాప్తి చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆయన హితవు పలికారు.

# జీరో క్యాజువాలిటీ లక్ష్యంతో సహాయక చర్యలు ముమ్మరం

అమరావతి: మొంథా తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా "జీరో క్యాజువాలిటీ" లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని, ప్రభుత్వ యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తుపాను సన్నద్ధతపై ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో దాదాపు 40 లక్షల మంది ప్రజలు తుపాను ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. వీరి భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదకర ప్రాంతాల్లోని 1,238 గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాధితుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,906 పునరావాస కేంద్రాలను సిద్ధం చేసినట్లు వివరించారు. ముఖ్యంగా 3,465 మంది గర్భిణులు, బాలింతలను గుర్తించి, వారిని సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ముందస్తు చర్యల్లో భాగంగా 14,798 పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, వాటిలో 364 పాఠశాలలను తుపాను షెల్టర్లుగా మార్చారు. అక్టోబర్ 29 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బోటింగ్, బీచ్‌లలో పర్యాటకంపై పూర్తి నిషేధం విధించినట్లు లోకేశ్ వెల్లడించారు. సహాయక చర్యల కోసం 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. అగ్నిమాపక సిబ్బంది, బోట్ బృందాలు, చెట్లను తొలగించే బృందాలను లైఫ్ జాకెట్లు, ఇతర రక్షణ పరికరాలతో సిద్ధం చేశారు. అత్యవసర వైద్య సేవలకు 325 మెడికల్ క్యాంపులు, 876 ఆరోగ్య తక్షణ స్పందన బృందాలు, 108, 104 అంబులెన్సులను అందుబాటులో ఉంచారు. మూడు బోట్ క్లినిక్‌లను కూడా క్రియాశీలకం చేశారు. తుపాను అనంతరం విద్యుత్ పునరుద్ధరణ కోసం 772 బృందాలను 11,347 స్తంభాలు, 1,210 ట్రాన్స్‌ఫార్మర్లతో సిద్ధంగా ఉంచారు. రహదారులపై అడ్డంకులను తొలగించడానికి 7,289 యంత్రాలు, తాగునీటి సరఫరాకు 1,521 ట్యాంకర్లు, 1,037 జనరేటర్లు ఏర్పాటు చేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం కలగకుండా 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు, 10 మొబైల్ నెట్‌వర్క్ టవర్లను కీలక ప్రాంతాల్లో మోహరించారు. ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్మీ, ఎన్డీఎంఏ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని, లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దని మంత్రి లోకేశ్ సూచించారు. ప్రభుత్వం జారీ చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు. ఈ విపత్తును అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని ఆయన పిలుపునిచ్చారు.

## మొంథా తుపాను: ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందబాటులో ఉండాలి: మంత్రి నారా లోకేశ్

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాచారం ప్రకారం తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అవసరమైతే సహాయక చర్యలలో కూటమి పార్టీల కార్యకర్తలు కూడా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం తక్షణమే సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ శిబిరాలలో నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, తాగునీరు వంటి సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, దీనిని నివారించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖ సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా చూసే బాధ్యతను సెల్ ఫోన్ ఆపరేటర్లు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాలకు చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు, యంత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంట పొలాల్లో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున, నీటిని బయటకు పంపేందుకు అవసరమైన ఆయిల్ మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. 'మొంథా' తుపాను పరిస్థితులను గమనిస్తూ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు ఏ సాయం అవసరమైనా స్పందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం 24 గంటలూ సిద్ధంగా ఉంటుందని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ రేవంత్ అమలు చేయలేదు

## ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైంది

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎర్రగడ్డలో ఆటో కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు ఆటోలో వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులను రాహుల్‌గాంధీ మోసం చేసి ఓట్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. వారికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. "అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్‌రెడ్డి అమలు చేయలేదు. వారిని రోడ్డున పడేశారు. బాకీ పడిన రూ.24 వేలు వెంటనే చెల్లించాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే.. హామీని నెరవేరుస్తారు. చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున చెల్లించాలి'' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్... అన్ని రాష్ట్రాలకు నోటీసులు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. "దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు. విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ... అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు వారం రోజుల సమయం కోరగా, ధర్మాసనం అనుమతించింది. ఈ క్రమంలో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన 'డిజిటల్ అరెస్ట్' సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని, కేవలం కేసుల వివరాలను రికార్డుల రూపంలో అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.

# 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం: జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటిగ్రేటెడ్ రివిజన్ - ఎస్ఐఆర్) ఫేజ్‌వన్ విజయవంతంగా ముగిసిందని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. సోమవారం(సెప్టెంబర్ 27) కేంద్రం ఎన్నికల సంఘం మీడియా సమావేశంలో ఎస్ఐఆర్ మాట్లాడారు. 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు. 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం. బిహార్‌లో 7.5కోట్ల మంది ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తయ్యింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు. త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం. అర్ధరాత్రి తర్వాత ఓటర్ల జాబితా లాక్ చేస్తాం. ప్రతి ఇంటికి మూడుసార్లు బిఎల్ఓ విజిట్ చేస్తారు. బీఎల్ఓ ఇచ్చే ఎన్యుమరేషన్ ఫాంలో వివరాలు నమోదు చేసి సంతకం చేయాలి. 2003లో ఎవరితో ఉన్నామని లింక్ వివరాలు నమోదు చేయాలి. ఎన్యుమరేషన్ ఫామ్‌లో మ్యాచింగ్ , లింకింగ్ ప్రధానం.ఎన్యుమరేషన్ ఫాం రిటర్న్ చేసిన వారినే ఓటర్ జాబితాలో నమోదు చేస్తారు. బూత్ లెవెల్ ఏజెంట్లు 50 ఫారంలు ఎన్నికల సంఘానికి అందజేయవచ్చు. అన్ని ఎన్యుమరేషన్ ఫారంలు వచ్చిన తర్వాత ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తాం'అని తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకు ఎస్ఐఆర్. డిసెంబర్ 9న ముసాయిదా జాబితా విడుదల. డిసెంబర్ 9 నుంచి 8 జనవరి వరకు అభ్యంతరాల స్వీకరణ. డిసెంబర్ 9 నుంచి జనవరి 31 వరకు హియరింగ్ ,వెరిఫికేషన్ ఫిబ్రవరి 7న ఓటర్ల తుది జాబితా విడుదల ఉంటుందని వెల్లడించారు.

## గెలిస్తే అనుమానం వస్తుందని
# బీహార్‌లో బీజేపీ గెలవదు: కేఏ పాల్

హైదరాబాద్: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవదని, ఆ పార్టీయే ఆర్జేడీని గెలిపిస్తుందని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో అసలైన ఓట్లను తొలగించి, లేని ఓట్లను చేర్చారని ఆరోపించారు. దేశంలో ఈవీఎం ద్వారా ఓటింగ్ ఉన్నంత వరకు బీజేపీ అధికారంలో ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్‌లో బీజేపీ గెలిస్తే దేశ ప్రజలకు అనుమానం వస్తుందనే ఆలోచనతో అక్కడ ఆర్జేడీని గెలిపిస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే జరగాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానం కోసం తన పార్టీ పోరాడుతోందని కేఏ పాల్ పేర్కొన్నారు.

# ఏం.. మీరు న్యూస్ పేపర్లు చదవడంలేదా?... వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు ఫైర్

ఢిల్లీ: వీధి కుక్కల నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము జారీ చేసిన ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు (ప్రధాన కార్యదర్శులు) సమన్లు జారీ చేసింది. వారంతా నవంబర్ 3న తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని సోమవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) రూల్స్, 2023 అమలుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ ఏడాది ఆగస్టులోనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, చాలా రాష్ట్రాలు పట్టించుకోకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "అధికారులు వార్తాపత్రికలు చదవడం లేదా? సోషల్ మీడియా చూడటం లేదా? ఆదేశాలు అందకపోయినా, అఫిడవిట్లు ఇక్కడ ఉండాల్సింది. నవంబర్ 3న చీఫ్ సెక్రటరీలందరూ తప్పనిసరిగా కోర్టులో హాజరు కావాలి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని బెంచ్ వ్యాఖ్యానించింది. పశ్చిమ బెంగాల్, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయని కోర్టు గుర్తించింది. "దేశంలో వీధి కుక్కలకు సంబంధించిన ఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల విదేశాల దృష్టిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. మేం కూడా వార్తా కథనాలను చదువుతున్నాం" అని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో, ఈ కేసులో తమను కూడా భాగస్వాములను చేయాలని కోరుతూ వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్లపై కూడా కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. "దేశంలోని %=ఔా%లన్నీ ఈ కేసులో పార్టీలుగా చేరతామంటే, మన ముందు కోట్లాది మంది ఉంటారు కదా? సహేతుకమైన సూచనలు చేయండి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి విచారణ తేదీన చీఫ్ సెక్రటరీలు హాజరు కాకపోతే, కఠిన చర్యలతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఢిల్లీ విషయంలో ఎంసీడీ ఇచ్చిన నివేదిక సరిపోదని, అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయలేదో ఢిల్లీ చీఫ్ సెక్రటరీ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల ప్రకారం, కుక్కల స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలతో పాటు, వాటి కోసం ఏర్పాటు చేసిన షెల్టర్ల వివరాలతో అన్ని రాష్ట్రాలు నివేదికలు సమర్పించాల్సి ఉంది. ఈ కేసు తదుపరి విచారణ నవంబర్ 3న జరగనుంది.

## తక్కువ వ్యయంతో ప్రాణహిత
# చేవెళ్ల పునరుద్ధరణ: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు మంత్రి ఉత్తమ్. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెళ్లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్‌హౌస్ 30 మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం తగ్గి, నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర కేబినెట్ ముందుకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ప్రణాళిక తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీటిని, హైదరాబాద్‌కి తాగునీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

# ఏపీ కోస్తాపై మొదలైన 'మొంథా' తుపాను ప్రభావం

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలపై ప్రారంభమైంది. తుపాను కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి సమీపించే కొద్దీ దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన తాజా వివరాల ప్రకారం, 'మొంథా' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 520 కిలోమీటర్లు, కాకినాడకు 570 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుపాను మరింత బలపడి (మంగళవారం) ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం- దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోరే ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం - రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం- తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వరంగల్ ( లోకల్ గైడ్ ) : నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రాంనగర్ రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన వరి ధాన్యం , మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయ్యాలని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు.రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విదంగా రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని అన్నారు.సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు 23వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుందని, సీజన్ కు 4 నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కూడా రైతుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు న్యాయమైన మద్దతు ధర (%మీస్రా%) అందుతుంది. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ధైర్యంగా ముందుకు సాగాలి, రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి బంగారు యుగం మొదలైంది. రైతుల శ్రమ ఫలించే రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## మాలమహానాడు కన్వీనర్ గా బండమీది జైహింద్.



లోకల్ గైడ్ /బంట్వారం మాలమహానాడు మండల నూతన కమిటీ కన్వినర్ బండమిడి జైహింద్ ను ఏకగ్రీవంగ వికారాబాద్ జిల్లా మాలమహానాడు కమిటీ అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య నాయకులు వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్, జిల్లా సలహాదారులు కావాలి వసంత్ కుమార్, దరూరు మండల మాలమహానాడు అధ్యక్షులు బేగరి. వెంకటేష్ ఆధ్వర్యంలో కమిటీ ఎప్పటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దళితుల ఐక్యత అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని, మాలల అభివృద్ధి కోసం దళిత బహుజనుల హక్కుల కోసం, మనకు రవాల్సిన హక్కులు, సాధించుకునేలా పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో బంట్వారం మండల నాయకులు, పి. రాములు, బి. శివకుమార్, పి. రామప్ప. ఎం. రమేష్, బి. పోచయ్య, వెంకటేష్ బి. అనీల్ కుమార్, పి. అంజి, టీ. శివకుమార్, పి. కిషోర్, బి. జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీ డ్రా,నాగర్ కర్నూల్ జిల్లాలోని 67 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన సోమవారం ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన టెండర్దారుల ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 67 మద్యం షాపులకు గాను మొత్తం (1518) దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.ముందస్తు చర్యల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఫైరింగ్, అంబులెన్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ కులాలపై ద్వేషపూరిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని

-పోలీస్ శాఖను కోరిన ఫార్వర్డ్ క్యాస్ట్ ఈబిసి జాయింట్ యాక్షన్ కమిటీ



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాష్ట్రంలో ఇటీవలి కాలంలో ఫార్వర్డ్ కులాలపై జరుగుతున్న దూషణలు, అసభ్య వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓజిఆర్ఈ ఎస్ ఫార్వర్డ్ క్యాస్ట్ ఈబిసి జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. కమిటీ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డికి ఈ మేరకు ఒక ప్రతినిధి పత్రం సమర్పించారు. కమిటీ నేషనల్ ప్రెసిడెంట్ వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఇటీవల కొంతమంది వ్యక్తులు మీడియా, బహిరంగ వేదికలపై కొన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తున్నాము అంటూ, ఫార్వర్డ్ కులాల ప్రజలను హీనంగా, అసభ్య పదజాలంతో దూషిస్తూ మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు ఫార్వర్డ్ కులాల గౌరవాన్ని దెబ్బతీస్తూ, సామాజిక సమరస్యం దెబ్బతినేలా చేస్తున్నాయని, దీని ఫలితంగా కుల విద్వేషాలు రేగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బిసి రిజర్వేషన్లపై న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో కొంతమంది వ్యక్తులు ఫార్వర్డ్ కులాలను రిజర్వేషన్లకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారం చేస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను విమర్శిస్తూ ఫార్వర్డ్ కులాలపై వ్యతిరేక భావన సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ విధమైన చర్యలు సామాజిక అసమతుల్యతకు దారి తీసే ప్రమాదం ఉందని, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాలని, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ఫార్వర్డ్ కులాల ప్రజలు గౌరవంగా, ఆత్మగౌరవంతో జీవించే హక్కును కాపాడాలని కమిటీ నాయకులు డిమాండ్ చేశారు.

# చిరు వ్యాపారులకు అండగా నిలిచిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

-మున్సిపల్ అధికారుల తీరుపై వ్యాపారుల ఆవేదన





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం పాత మున్సిపల్ ఆఫీస్ ఎదుట సోమవారం చెట్టు పూజ సందర్భంగా పూజా సామాగ్రి, అరటి పండ్లు, పూలు వంటి వస్తువులు విక్రయించేందుకు చిన్న వ్యాపారులు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, వారిని మున్సిపల్ అధికారులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, వ్యాపారుల పక్షాన నిలబడి, అధికారులతో చర్చించి వారికి అనుమతి కల్పించారు. ఆనంద్ కృష్ణారెడ్డి జోక్యంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. మీరు మాకు దేవుడిలా వచ్చి ఆదుకున్నారు. ఎక్కడ ఏ పేదలకు ఇబ్బంది ఉన్నా వెంటనే స్పందిస్తున్న మీరు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలి అంటూ చిరు వ్యాపారులు ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# గీతంలో మాలిక్యులర్ మోడలింగ్ పై కార్యశాల

-ప్రధాన శిక్షకుడిగా అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్

-సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదు లోని పరిశోధనా స్కాలర్లు, బి.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థుల కోసం మాలిక్యులర్ మోడలింగ్, వర్చువల్ స్క్రీనింగ్ అనే అంశంపై రెండు రోజుల ఆచరణాత్మక వర్క్ షాపును ప్రారంభించింది. పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.మాలిక్యులర్ మోడలింగ్, ఔషధ పరిశోధన కోసం సమగ్ర వేదిక అయిన మోల్ సాఫ్ట్ ఐసీఎం గురించి ఆయన లోతైన పరిచయాన్ని అందించారు. మోల్ సాఫ్ట్ పరిణామ క్రమం, దాని ప్రపంచ, జాతీయ వినియోగా దారుల వివరాలు, ఐసీఎం ప్రో ఫంక్షనాలిటీలు, పాకెట్ డిసిప్లే (చిన్న ప్రదర్శన), ఐసీఎం-వీఎల్ఎస్, 3డి లిగాండ్ ఎడిటర్ పరిచయం, అధునాత ఏఐ, ఎంఎల్ ఆధారిత సాధనాలు వంటి కీలక అంశాలను ఆయన వివరించారు. స్కోరింగ్ ఫంక్షన్లు, ఆర్టీసీఎన్ఎన్ స్కోర్, ప్రేరిత, ఫిట్ డాకింగ్, ఇతర అత్యాధునిక విధానాలతో సహా ఐసీఎం టెక్నాలజీ గురించి కూడా ఆయన విడమరచి చెప్పారు.త్వరలో నిర్వహించనున్న మోల్ సాఫ్ట్ ఇండియా యూజీఎం 2025లో పాల్గొనమని విద్యార్థులను డాక్టర్ సర్దార్ ఆహ్వానించారు. ఇందులో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీ ఉంటుందని, విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ సర్దార్ తెలియజేశారు. ఐసీఎం సాధనాల సాయంతో వారి పరిశోధనలను ప్రదర్శించమని ఆయన పాల్గొనేవారికి ప్రోత్సహించారు. కంప్యూ టేషనల్ డ్రగ్ డిస్కవరీలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడం, పరిశ్రమ, ప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ టెక్నాలజీలకు విలువైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు

# దుండిగల్ పోలీసుల చాకచక్యంగా క్యాష్ బారిష్

-పేరుతో ప్రజలను మోసం చేసిన గ్యాంగ్ అరెస్ట్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీసులు క్యాష్ బారిష్ పేరుతో అమాయకులను మోసం చేసిన ముఠాను పట్టుకున్నారు. డీసీపీ (మేడ్చల్ జోన్) ఎన్.కోటి రెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. దుండిగ ల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 1043, 2025, యు/ఎస్123, 318(4), 303(2) ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ కేసులో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. మొహమ్మద్ ఇర్ఫాన్ (44) సోఫా వర్కర్, బహదూర్ పుర, హైదరాబాద్.గుగులోత్ రవీందర్ (40), మేకప్ ఆర్టిస్ట్, ఫిల్మ్‌నగర్, హైదరాబాద్.కవిరా సాయి బాబా (41), కొరియర్ డెలివరీ బాయ్, సురారం, మేడ్చల్. ఠాకూర్ మనోహర్‌సింగ్ (39), ధోబీ, ఖైరతాబాద్, హైదరాబాద్. అబ్దుల్ కయ్యూమ్ (యూపీ రాష్ట్రానికి చెందినవాడు, గ్యాంగ్‌లో 'గురు' పాత్ర పోషించాడు ఇతను తప్పించుకు తిరుగు చున్నాడు. నిందితులు ప్రజలను క్యాష్ బారిష్ పూజ పేరుతో ఆకర్షించి, ఈ పూజ చేస్తే డబ్బు రెట్టింపు అవుతుంది అని నమ్మించి డబ్బులు తీసుకునేవారు. పూజ అనంతరం ప్రసాదం పేరుతో మత్తు కలిపిన పాలు, స్వీట్లు ఇచ్చి బాధితులను అపస్మారక స్థితిలోకి నెట్టేవారు. ఆ సమయంలో వారి వద్ద ఉన్న నగదుతో పారిపోతుండేవారు. 8.5 లక్షలు నగదు, ఒక దేశీ తుపాకీ, కత్తి (అయుధాల స్వాధీనం నేపథ్యంలో ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్లు కూడా చేర్చారు) అక్టోబర్ 18న గండిమైసమ్మ ఎక్స్‌రోడ్డు వద్ద మోసం జరగగా, అక్టోబర్ 21న ఫిర్యాదు అందింది. వెంటనే సీసీఎస్, మేడ్చల్ టీమ్ దర్యాప్తు ప్రారంభించి అక్టోబర్ 26 సాయంత్రం నిందితులను గండిమైసమ్మ వద్ద అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో ఏసీపీ సిహెచ్ శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్, డీఐ ఎం.బాలరెడ్డి, మేడ్చల్ డీఐ పి.కిరణ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి.దళినాయుడు, ఎస్ఐ డి.ఎన్.ఈశ్వర్, క్రైమ్ సిబ్బంది హెచ్‌సీ వెంకటయ్య, పీసీలు రాజనీకాంత్, బాలరెడ్డి, హెచ్‌జీ లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి పథంలో దూసుకు పోవాలంటే హస్తం గుర్తుకు మద్దతివ్వాలని పిలుపు

-కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

-మిరియాల రాఘవరావు, యువ నాయకుడు ప్రీతం

హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే రాబోయే ఉపఎన్నికలలో హస్తం గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం షేక్ పేట్ డివిజన్ లో ఇంటింటి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో పాటు శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ బిల్డర్, కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిరియాల మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి శూన్యంగా మారిందని, పేద ప్రజలకు ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా కేటాయించలేదని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించ గల పార్టీ కేవలం కాంగ్రెస్ మాత్రమేనని, అభివృద్ధి సాధ్యమయ్యే మార్గం కాంగ్రెస్ ద్వారానేనని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు తమ భవిష్యత్తు కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)బోరబండడివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలలో ఉత్సాహం నింపిన కాంగ్రెస్ నాయకులు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు తపనగా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి బోరబండ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు. ప్రతి వీధిలో ప్రజలను కలుస్తూ, అభ్యర్థి నవీన్ యాదవ్ అభివృద్ధి దృష్టి, ప్రజా సంక్షేమానికి ఆయన కట్టుబాటు గురించి వివరించారు.బోరబండ ప్రాంతంలోని ముస్లిం సోదరులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని ఆత్మీయంగా ఆహ్వానించి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి వారి నేతృత్వంలో తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజల గెలుపు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోంది. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయాలు. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ యాదవ్ ని గెలిపించాలి, అని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ యువ, ప్రజల మనసును చదివిన నాయకుడు. ఆయనకు ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. ప్రతి ఓటరు ఈసారి కాంగ్రెస్ పట్ల నమ్మకాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేస్తే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగురుతుంది, అని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత నాపై ఉంది. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతాను. రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను, అని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల మధ్య ఉత్సాహ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పట్ల విశ్వాసం వ్యక్తమవుతోంది.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే ఘన విజయం సందర్భంగా

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సంబురాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ : ఎంతో ప్రతిష్టాత్మకంగా, హోరా హోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టీయుడబ్ల్యూజే మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించిందని అన్నారు. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజేయూ ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విషసర్పాలన్నీ ఏకమై, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, చారిత్రాత్మక తీర్పుతో చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పి, ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీతో గెలిపించిన హైదరాబాద్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ముచేయకుండా, వారి రుణాన్ని తీర్చుకోడానికి నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పివి. మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, పిన్నా శివ కుమార్, యూనియన్ నాయకులు సిహెచ్ సోమ నర్సయ్య,కెంచ కుమారస్వామి, మాదం రజినీకుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సాయిరాం, యాంసాని శ్రీనివాస్, మంచాల రాజు, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, రామ్మోహన్, సంపతి ప్రభాకర్, తాండూరి గోపి, కొమ్మాలు, సిహెచ్ రమేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నేతృత్వంలో కొనసాగిన లక్కీ డ్రా.



గద్వాల, లోకల్ గైడ్ :మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 34 మద్యం షాపులకు గాను మొత్తం 774 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఇతర ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. వైన్ షాపుల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ షాప్ నంబర్ 1కు జి.నవీన్ కుమార్ రెడ్డి, షాప్ నంబర్ 2కు కె.చరణ్ కుమార్, షాప్ నంబర్ 3కు బి.రాధమ్మ, షాప్ నంబర్ 4 (గౌడ్ కేటగిరీ)కు శ్రీధర్ గౌడ్, షాప్ నంబర్ 5కు కురువ లక్ష్మన్న, షాప్ నంబర్ 6కు జే.జగన్ మోహన్ రెడ్డి, షాప్ నంబర్ 7 (ఎస్సీ కేటగిరీ)కు హెచ్.సురేష్, షాప్ నంబర్ 8కు సి.నరేష్ గౌడ్. అయిజ మునిసిపాలిటీ పరిధిలో షాప్ నంబర్ 1 (ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న, షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న, షాప్ నంబర్ 3 (గౌడ్ కేటగిరీ)కి పి.భాస్కర్ గౌడ్, షాప్ నంబర్ 4 (ఓపెన్ కేటగిరీ)కి పి.జయన్న గౌడ్, షాప్ నంబర్ 5 (ఓపెన్ కేటగిరీ)కి మంథా రేఖ, షాప్ నంబర్ 6 (ఓపెన్ కేటగిరీ)కి పి.వీరన్న గౌడ్. మల్దకల్ గ్రామంలోని షాప్ నంబర్ 1 (ఎస్సీ కేటగిరీ)కు గడ్డం విజయ్ రాజు, షాప్ నంబర్ 2 (గౌడ్ కేటగిరీ)కు రాఘవేంద్ర గౌడ్. ధరూర్ గ్రామం/ చిన చింతరెవుల గ్రామంలోని షాప్ నంబర్ 1కు వై. పద్మావతి, అదే గ్రామంలోని షాప్ నంబర్ 2కు పాచర్ల రామ్ గౌడ్. గట్టు గ్రామంలోని షాప్ నంబర్ 1కు టీ.శ్రీధర్ రెడ్డి, బల్గేర గ్రామంలోని షాప్ నంబర్ 1కు గొల్ల నరేందర్ రెడ్డి. కలూర్ తిమ్మన్ దొడ్డి, నందిన్నె గ్రామంలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి.అలంపూర్ మునిసిపాలిటీ షాప్ నంబర్ 1కు మేక వెంకట్ రెడ్డి. వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ 1కు లగుసాని శ్రీ వరుధన్, షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు బి.మాధవ స్వామి.రాజోలి గ్రామంలోని షాప్ నంబర్ 1కు మండ్లం రామి రెడ్డి. ఉండవల్లి, పుల్లూరు పరిధిలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి, షాప్ నంబర్ 2కు దట్ల రాజా రామ మోహన రెడ్డి, షాప్ నంబర్ 3కు ఎం. సుజాత, షాప్ నంబర్ 4కు ఏ. ఉపేందర్ యాదవ్. మానవపాడు గ్రామ పరిధిలోని షాప్ నంబర్ 1కు ఈ. చంద్రశేఖర్. షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు ఎం.మనోజ్ కుమార్ ఎర్రవల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (గౌడ్ కేటగిరీ)కు ఈ.మల్లికార్జున గౌడ్, అదే గ్రామంలోని షాప్ నంబర్ 2 (ఓపెన్ కేటగిరీ)కు కురువ సుధాకర్, జింకలపల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (ఓపెన్ కేటగిరీ)కు నక్క స్వామిలు ఉన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
మంగళవారం -28 అక్టోబర్,- 2025

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



నిర్మల్ : లోకల్ గైడ్ : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,2002 ఎన్నికల జాబితాను ప్రామాణికంగా తీసుకుని 2025 ఎన్నికల జాబితాతో నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు.ఓటర్ల వర్గీకరణ ప్రకారం, 2002 జాబితాలో ఉన్నవారిని ఏ,లేని వారిని బి,22%-%37 మధ్య వయస్సు ఉన్నవారిని సీ,18%-%21 మధ్య ఉన్నవారిని డి నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు వివరించారు. మొదటగా కేటగిరీ 'ఏ' ఓటర్ల వివరాలను బి.ఎల్.ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని, ధృవీకరణ పూర్తయిన తర్వాత వారి స్టేటస్ యాప్‌లో బ్లూ కలర్ నుండి గ్రీన్ కలర్‌కి మారుతుందని,ఇది ధృవీకరణ పూర్తయిందని సూచిస్తుందని కలెక్టర్ వివరించారు.కేటగిరీ 'ఏ'ధృవీకరణ అనంతరం, కేటగిరీ 'సి 'మరియు 'డి 'ఓటర్లను బి.ఎల్.ఓ యాప్ ద్వారా సంబంధిత కుటుంబాలకు లింక్ చేయాలని ఆయన సూచించారు.ఈ ప్రక్రియను ఈ.ఆర్.ఓ పర్యవేక్షణలో, బి.ఎల్.ఓ సూపర్వైజర్లు మరియు బి.ఎల్.ఓ లతో సమన్వయంతో శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలనిలబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిగా, స్పష్టమైన వివరాలతో సిద్ధం చేయాలని సూచించారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో టాప్4 స్థానంలో ఉందని పేర్కొంటూ, అన్ని పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. భూదాన్, 22(ఏ), అక్వైర్డ్ ల్యాండ్స్, సీలింగ్ ల్యాండ్స్,ఎండోమెంట్స్ ల్యాండ్స్ వంటి అన్ని కేటగిరీలకు సంబంధించిన ఫారవ్1లో సరైన రిఫరెన్సులు,ప్రస్తుత పహాణి వివరాలు,సర్వే నంబర్లు ఖచ్చితంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.భూముల స్థితి స్పష్టంగా ఉండేలా వ్యవసాయేతర భూములు, రోడ్లు, కాలువల స్థానాలను ట్రేస్ మ్యాప్‌లో ఖచ్చితంగా చూపించాలని సూచించారు. అలాగే,జి.పి.ఓ పర్యవేక్షణలో భూమి స్వాధీనం తప్పనిసరిగా పంచనామా రూపంలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు, అన్ని మండలాల తహసిల్దార్లు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లు, ఎన్నికల విభాగ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ విజయానికి

-బీసీ ఐక్యవేదిక పిలుపు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. సినీ నిర్మాత, పేదల పాలిటి పెన్నిధి అయిన చిన్న శ్రీశైలం కుమారుడు నవీన్ యాదవ్ నిజాయితీ గల నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కులాల ప్రజలను ఉద్దేశించి మాటాడుతూ..భేరి రామచందర్ యాదవ్, నవీన్ యాదవ్ ప్రజలతో సుఖదుఃఖాలు పంచుకునే సేవాభావి నేత అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్, మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్ దాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, యాదగిరి యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, పద్మశాలి సంఘం మధు, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్ తదితరులు పాల్గొని నవీన్ యాదవ్‌కు మద్దతు తెలిపారు.

## ఆరగిద్దలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ కార్యక్రమం.



గట్టు, లోకల్ గైడ్ :జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ (రబీఎస్ కే)కార్యక్రమం నిర్వహించారు.పుట్టుకతో వచ్చే లోపాలు వ్యాధులు, మరియు అభివృద్ధి ఆలస్యం వంటివి పిల్లలకు ముందుగా గుర్తించి ఉచితంగా ఆర్ బీఎస్ కే ఆధ్వర్యంలో చికిత్స అందిస్తారు. పుట్టుక నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందించడం దీని లక్ష్యం ప్రాథమిక పాఠశాల ఆరగిద్దలో 250 పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్ బీఎస్ కే నోడల్ అధికారి జయరాజు, కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ వధన్, సద్దాం హుస్సేన్, సౌభాగ్య లక్ష్మి, కృష్ణ ప్రద, బుడ్డన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం : లోకల్ గైడ్ :లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో "మెగా రక్తదాన శిబిరం"

స్వయంగా రక్త దానం చేసిన జిల్లా

ఎస్పీ డా. జి. జానకి షర్మిల , అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీ



నిర్మల్ : లోకల్ గైడ్:పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆధ్వర్యంలో "మెగా రక్తదాన శిబిరం" ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి, పోలీసు సిబ్బంది ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఎస్పీ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన, కూడా రక్తదానం చేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ ప్రజలు తరలివచ్చారు. రక్తదానంలో వ్యాపారవేత్తలు, రైతులు, ముఖ్యంగా యూత్, ఆటో యూనియన్లు, 30 మందికి పైగా(జిల్లా మెడికల్ హెల్త్ ఆర్గనైజేషన్) సిబ్బంది వంటి విభిన్న వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం.ఈ మెగా రక్తదాన శిబిరంలో నిర్మల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తానూర్, భైంసా, లోకేశ్వరం, కాల్వ,జాం, సారంగాపూర్ దస్తూరాబాద్, కడెం,ఖానాపూర్, పెంబి వంటి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ"ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే కొత్త జీవితం ఇవ్వడమే. రక్తదాతలు సమాజంలో నిజమైన దేవుళ్లు" అని ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది అని పేర్కొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన , ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వా లక్ష్యం
- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో, దమ్మన్నపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ లతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని అన్నారు.మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు రైతులకు వివరించారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 లోపు ఉండే విధంగా తాలు లేకుండా తీసుకురావాలని సూచించారు. కాంటాలు నిర్వహించిన వారం రోజుల లోపు మద్దతు ధరతో పాటు రూ 500 బోనస్ కూడా రైతు అకౌంట్లో జమ చేయబడుతుందని రైతులకు తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ, టార్పాన్లు తగు మౌలిక సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని అన్నారు. సన్నాలకు 500 రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,మార్కెట్ డైరెక్టర్లు కర్ర మాలతి రెడ్డి, బచ్చు గంగాధర్ రావు,ఎద్దు శ్రీనివాస్,మల్యాల దేవేందర్,అంగోత్ నాను నాయక్,అల్ల కొమురయ్య,ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుంటి కుమార స్వామి, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ మనోహర్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి, గడ్డం సమ్మయ్య,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిద్దుముళ్ళ భాస్కర్,దికొండ ఉపేందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, సురారాపు నిరంజన్, ఐకెపి సిబ్బంది,రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం: లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే.. బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం.

పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి




పెద్దపల్లి, అక్టోబర్ 27: (లోకల్ గైడ్)బీసీలకు జనాభా దమాషా ప్రకారం 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని, పార్టీ పరంగా ఇస్తామనడానికి బీసీలు బిక్షగాళ్లు కాదని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు పార్టీలకు అతీతంగా జిల్లాలోని బీసీలందరిని కలుపుకపోయి, బీసీల హక్కుల కొరకు పోరాటం చేస్తామని బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కులసంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకోని బీసీ రిజర్వేషన్లు కోసం కొట్లాడుతామన్నారు. త్వరలోనే అన్ని కులసంఘాలు, బీసీ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలా ముందుకు పోవాలనేదాని పై కార్యచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన నన్ను గుర్తించి పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తన పై రాష్ట్ర బీసీ జేఏసీ నమ్మకంతో పెట్టిన భాధ్యతను నేరవేరుస్తానని ఆమె అన్నారు. బీసీ జేఏసీ చైర్మెన్‌గా ఎన్నికైన దాసరి ఉషను పలు బీసీ సంఘాలు, కులసంఘాల ప్రతిన్యిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బంధం రామ్మూర్తి, కౌన్సిలర్ మహంత కష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, బొల్లం భూమేష్, గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల బత్తుల భూమయ్య తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ , తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మిట్టపల్లి శ్రీనివాస్ మీసేవ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు, బీరం రవి మున్నూరు కాపు సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య, దొడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ధన - ధన్య కృషి యోజన అమలుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి



గద్వాల, లోకల్ గైడ్ :వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులు సాంకేతికతను వినియోగిస్తూ మెరుగైన ఆదాయాన్ని పొందేందుకు ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన (పీఎండిడీ కే వై) లక్ష్యమని, జిల్లాలో పథకం విజయవంతం చేసేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ జిల్లా నోడల్ అధికారి పౌసుమిబసు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పీఎండీడీకేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో సోమవారం గద్వాల కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పథకం అమలుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు వైవిధ్యమైన పంటలు సాగు చేస్తూ, సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా ఫలితంగా మెరుగైన ఆదాయాన్ని పొందేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనుబంధ రంగాలైన ఉద్యాన, పశు, మత్స్య, తదితర రంగాలకు చెందిన లబ్ధిదారులు సైతం తమ వృత్తుల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడానికి ఈ పథకం దోహదపడు తుందన్నారు. మార్కెట్లో ప్రస్తుతం డిమాండ్ ఉండే పంటలు సాగు చేస్తూ, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులతో నీటి వసతి పుష్కలంగా ఉండడంతో మత్స్య పరిశ్రమ కూడా ఆశించదగ్గ అభివృద్ధి సాధించే దిశగా ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్ డిమాండ్ ను అనుసరించి ఆయా రంగాల్లో అవసరమైన ఉత్పత్తులను పెంపొందించడం, అందుకు రైతులకు అవసరమైన సహాయ, సహకారాలను ఈ పథకం ద్వారా సంపూర్ణంగా అందించడం జరుగు తుందన్నారు. బ్యాంకర్లు రైతులకు, గోదాములు నిర్మించుకునే ఔత్సాహికులకు వివిధ సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ముందుండాలని కోరారు. ఇదివరకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, అనుబంధ రంగాలకు అమలు చేస్తున్న పలు పథకాలకు తోడు పీఎండిడికేవైను జోగులాంబ గద్వాల జిల్లా లబ్ధిదారులు 100శాతం సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పీఎండిడికేవైకు దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేస్తే అందులో మన జిల్లా ఉండడం గర్వకారణం అన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే ఆరు సంవత్సరాల్లో ఇక్కడి రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలం నుంచి కొంతమంది ఆదర్శ రైతులకు ఎంపిక చేసి వారు మిగతా రైతులకు స్ఫూర్తినిచ్చేలా పంటల సాగు విషయంలో ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా రైతు వేదికల్లో అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పథకం అమలుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తారని, అప్పటివరకు సంబంధిత శాఖల అధికారులందరూ అవసరమైన పూర్తి కార్యాచరణతో సమాయత్తం కావాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో జిల్లాలో ఇప్పటికే వివిధ శాఖల్లో అమలవుతున్న పథకాలపై, రుణ సదుపాయాలు, ఈ ప్రాంత మౌలిక వసతులు, తదితర విషయాలపై శాఖల వారీగా నోడల్ అధికారి పౌసుమిబసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నోడల్ అధికారి పౌసుమిబసు ఎర్రవల్లి మండలం, కొండేరు గ్రామంలో రైతులు సాగుచేసిన కూరగాయల పంటలను పరిశీలించారు. రైతులు గ్రూపులుగా కలిసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని, ఉద్యానవన శాఖ నుండి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బీచుపల్లి గ్రామం వద్ద ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించి సాగు వివరాలు, మార్కెటింగ్, తదితర విషయాలను రైతులు. సంబంధిత అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, డిపిఓ నాగేంద్రమ్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారిని షకీలాబాను, కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు, పలువురు ఆదర్శ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌కు ఖమ్మం క్రీడాకారులు ఎంపిక




ఖమ్మం : లోకల్ గైడ్ : మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నందు జరగబోయే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు తెలంగాణ జట్టు తరఫున ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు రెడ్డి సాయి శివ (మెన్ విభాగం), పరిటాల జ్వలిత్ న్యూ రిడ్జ్ స్కూల్(జూనియర్ విభాగం), పిట్టల మోహిత్ హార్వెస్ట్ జూనియర్ కాలేజీ.ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రీడాధికారులు మరియు ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించి, రాష్ట్రానికి మరియు ఖమ్మం జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు.జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, ఉపాధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.జిల్లా కార్యదర్శి మరియు కోచ్ సాంబమూర్తి మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో ఖమ్మం విద్యార్థులు పాల్గొనడం జిల్లాకు ఎంతో గర్వకారణమని, ఈ పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఖమ్మం జిల్లా క్రీడా లోకం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ




పెద్దపల్లి , అక్టోబర్ 27: (లోకల్ గైడ్)లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫీజు గడువును పెంచాలి పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్



లోకల్ గైడ్:లక్షెట్టిపేట్, అక్టోబర్ 27: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువును పెంచాలని పీ డీ ఎస్ యూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువు సోమవారంతో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని, కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీల గడువును పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్,అజయ్, ఆంజనేయులు,విజయ్,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు సాంక్షన్ చేయాలని భైంసా సబ్ కలెక్టర్ కు వినతి పత్రం.




నిర్మల్ : లోకల్ గైడ్ :భైంసాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తానూర్ మండలం లోని ఝరి (బి) గ్రామం బోల్స నుండి ఝరి (బి) , ఝరి (బి) తాండా గ్రామం వరకు బిటి రోడ్డు నియమించాలని భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కు గైక్వాడ్ సాయినాథ్, తదితర యువకులు వినతి పత్రం అందించారు.ఝరి (బి) గ్రామాలు ఝరి.(బి) తాండా గ్రామాల కొత్త రహదారి మరమ్మత్తు లేదా నిర్మాణం కోసం బిటి రోడ్డు బోల్సా గ్రామం సమీపం నుండి ఝరి (బి) , ఝరి (బి) తాండ కు అనుసంధానించే రోడ్డు గుంతలు,అసమాన ఉపరితలాలతో అధ్వాన్నంగా ఉంది. అలాగే ఉపాధ్యాయులకు బాగా ఇబ్బందిగా మారిందనివిద్య, ఆరోగ్య సంరక్షణ, మార్కెట్లు వంటి ముఖ్యమైన సేవలను పొందేందుకు గ్రామస్తులకు ఈ రోడ్డు ఒక్కటే మార్గమని,అధ్వాన్నమైన రోడ్డు పరిస్థితి పాఠశాల పిల్లలు, రైతులు రోజువారీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా కొత్త బిటి రోడ్డును మంజూరు చేసి మరమ్మతులు చేయాలని లేదా వేయాలని కొత్తగా బిటి రోడ్డు మంజూరు చేయాలని వారు కోరారు. వెంటనే కొత్త రోడ్డును మంజూరు చేసేలా చూస్తానని కలెక్టర్ హాము ఇచ్చారు.

# బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాఘవేంద్ర.

జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ

చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్న రాఘవేంద్ర.



వనపర్తి రూరల్ తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 27:వనపర్తి జిల్లాలో బీసీల అభివృద్ధి కోసం పని చేస్తానని వనపర్తి బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి రాఘవేంద్ర అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ విద్యానగర్ లోని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ అధ్యక్షులు గా తనను నియమిస్తూ నియమాక పత్రాన్ని అందజేశారని ఆయన తెలిపారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు కోసం పని చేస్తానని చెప్పారు. వనపర్తి జిల్లా లో ఉన్న బీసీ లను ఒక తాటిపైకి తెచ్చి ఐక్య పోరాటాలు చేస్తానన్నారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో జనాభా సర్వే చేసిన తర్వాత నే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తూ చట్టం తెచ్చిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు ప్రధాన భూమిక పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ లు వివిధ రాజకీయ పార్టీల లో పని చేస్తున్నప్పటికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకొనుటకు కలసి రావాలన్నారు. జిల్లా లో బీసీ లు స్థానిక ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు గా అవకాశం దక్కించుకోవాలంటే 42శాతం రిజర్వే షన్లు సాధించుకోవాలన్నారు.బి.సి జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణ తనపై గురుతరమైన బాధ్యత పెట్టారని, అందుకు అందరి సహకారం తో ముందు కు పోతానన్నారు. వనపర్తి జిల్లాలోను బీసీలకు విద్య, వైద్యం, బీసీ కార్పొరేషన్ పదవులు బీసీ లకే ఇవ్వాలనే డిమాండ్ తో పని చేస్తానని ఆయన చెప్పారు. బీసీ ల అభివృద్ధి కొరకు నేను ఎల్లప్పుడూ పోరాడుతానన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ కృష్ణ య్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ మున్నూరు రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్..

పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన

విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...



రామగుండం అక్టోబర్:27 :(లోకల్ గైడ్)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,గారు ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ ., పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగోని గుట్ట పై మైసమ్మ ఆలయాన్ని కూల్చివేయకూడదు

- ఎన్కతలలో అడ్డుకున్న గ్రామస్తులు - పోలీసుల రంగ ప్రవేశం



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని మోమిన్ పేట్ మండలం, ఎన్కతల గ్రామానికి చెందిన రైతులు మండిపడ్డారు. టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు సిద్ధమవగా సోమవారం రైతులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ప్రభుత్వం సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు తెలిపారు.



పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్ నేతృత్వంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో చర్చించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధిని గ్రామస్తులు అడ్డుకోకూడదని, ఇదే సమయంలో ప్రజల మనోభావాలను కూడా అధికారులు గౌరవించాలని ఎస్ఐ అరవింద్ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా దరఖాస్తులు 3922, 88 దుకాణాల లైసెన్సులు కేటాయింపు

అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయిప్రజలు అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్




కొత్తగూడెం, లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన తల్లాడ పట్టణవాసి గోపిశెట్టి సుస్మిత..



ఖమ్మం జిల్లా తల్లాడ: లోకల్ గైడ్: తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత మండల ప్రజా పరిషత్ అధికారి(ఎంపీడీవో)గా బాధ్యతలు చేపట్టారు. సోమవారం మహబూబాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఆమె తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మధుర క్షణాన్ని తన తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులు కళ్ళారా వీక్షించారు. తమ బిడ్డ చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాన్ని సంపాదించి బాధ్యతలు చేపట్టినది చూసి తల్లిదండ్రులకు నవ్వులతో కడుపు నిండిపోయింది. తొలుత ఆమె మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీసీఈవో డి. పురుషోత్తంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ పట్టణానికి చెందిన ఆడబిడ్డ మహబూబాబాద్ లో ఉన్నతాధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల తల్లిదండ్రుల ఆనందం వెలకట్టలేనిది.

# హనుమకొండ లో లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు 67 మద్యం షాపులకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ: వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 67 మద్యం షాపులకు లాటరీ డ్రా ను సోమవారం తీశారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు-మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ డ్రాను తీసేందుకు ఏర్పాట్లు చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరై డ్రా తీశారు.



67 మద్యం షాపులకు గాను 3175 దరఖాస్తులు రాగా లాటరీ పద్ధతిన డ్రాను తీశారు. ఒక్కో మద్యం దుకాణానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డ్రా తీసి సంబంధిత నెంబర్ ను ప్రకటించారు. మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ పద్ధతిన డ్రా లో కేటాయించబడిన అభ్యర్థికి కేటాయింపు పత్రం ఎక్సైజ్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు విరివిగా పాల్గొనండి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లాలోని 63 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించు రైతు నేస్తం కార్యక్రమం లో , రేపు మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, రైతులకు ఇదొక మంచి సదవకాశమని ఇంకా వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు ఏర్పాటులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం తెలిపినారు

# దివ్యాంగుల చట్టం 2016 పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




కొత్తగూడెం : లోకల్ గైడ్ :స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టం 2016 పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ దివ్యాంగుల చట్టం 2016 92/ఏ ప్రకారం దివ్యాంగులను కించపరిచిన, అవహేళనలుగా మాట్లాడిన, అవయవ లోపాలను ఎగతాళి చేసిన, దివ్యాంగులను గాయపరచినా, కించపరిచినా, అసభ్య పదజాలంతో అవమానపరిచినా, దివ్యాంగుల పరికరాలను ధ్వంసం చేసినా 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ 10 వేల నుండి రూ 5 లక్షల వరకు నేరం రుజువైతే విధించబడునని ఆయన తెలిపారు. సమాజంలో దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, దివ్యాంగుల చట్టం 2016 పై అతి త్వరలో సంబంధించిన జిల్లా అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు కిష్టా శ్రీనివాస రావు వాల్మీకి, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు అలవాలరాజా పెరియార్, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అప్పన్న దాసు బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రజావాణికి 112 వినతులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ : ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు వినతులను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వినతులను స్వీకరిస్తూ సమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 112 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 55 గొర్రె పిల్లలు మృత్యువాత.

- 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుల ఆవేదన.

- ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి.




లోకల్ గైడ్/ తాండూర్: వీధి కుక్కల దాడిలో 55 గొర్రెపిల్లలు మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన ఒగ్గు సత్తయ్య కుటుంబం మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు.అయితే ఎప్పటిలాగే మేకలు గొర్రెలను తీసుకొని మేత మేపడం కోసం పొలానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి దగ్గర ఉన్న 55 గొర్రె పిల్లలను తనకున్న షెడ్డులో కట్టేసి వెళ్లాడు.సాయంత్రం నాలుగు గంటల సమయంలో వీధి కుక్కలు దొడ్డిలోకి ప్రవేశించి గొర్రె పిల్లలపై ముకుమ్మడిగా దాడి చేశాయి. ఈ దాడిలో 55 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మృతిచెందిన గొర్రె పిల్లల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము స్పందించి తక్షణమే నష్టపరిహారం కింద తమను ఆదుకోవాలని బాధితులు అధికారులను విజ్ఞప్తి చేశారు.

# వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాప్ లు పెట్టొద్దు

గుడి, బడి పక్కనే ఉన్నా ఆ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి ఐటీడీఏ పీవోకు వైయస్సార్ నగర్ వాసులు వినతి



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాపులు ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, ఈ ప్రాంతంలో వీటిని ఇక్కడి నుంచి ఎత్తివేయాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బీ రాహుల్ ఐఏఎస్ కు వైయస్సార్ నగర్ వాసులు సోమవారం ఐటీడీఏలో జరిగిన గిరిజన దర్బార్లో వినతి పత్రం అందజేశారు. గుడి, బడి పక్కనే ఉన్నా ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయనిపీవో దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన మ్యూజియం ఇటీవల ఆధునికరించడం జరిగిందని ఈ ప్రాంతంలో యాత్రికులు, భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు నిత్యం సంచరిస్తుంటారని మద్యం దుకాణాలు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి బార్, బెల్ట్ షాపులు ఇక్కడి నుంచి ఎత్తివేయాలని పీవో కు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కార్యదర్శి కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జీ రవి, తోకల చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పట్టణంలో చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి - బిఎస్పీ.




లోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా:సోమవారం బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ పేరుతో నిరుపేదలైన చిరు వ్యాపారులపై కక్ష పూరిత వైఖరి మానుకోవాలని హెచ్చరించారు. రొట్టెలు కొట్టుకుని బ్రతికే వాళ్లపై, పండ్లు అమ్ముకుని బ్రతికే వాళ్లపై, పాన్ డబ్బాలు పెట్టుకుని బ్రతికే వాళ్లపై ప్రతి 15 రోజులకు ఒకసారి జేసీబీ తీసుకుని వెళ్లడం ఏంటనీ మండిపడ్డారు. అలా చేయమని ఏ రూల్ బుక్ లో ఉందని మండిపడ్డారు. పట్టణంలో చిన్న వర్షం వస్తే రోడ్లపై నీళ్లు మొత్తం ఆగుతున్నాయని, కొల్లాపూర్ చౌరస్తాలో వర్షానికి రోడ్లపై నీళ్లు ఆగుతున్నాయని, అట్లాగే శ్రీపురం రోడ్డు బీసీ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని రోజుల తరబడి ధర్నాలు చేశారని, హౌసింగ్ బోర్డు బీసీ కాలనీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే పట్టించుకోరు, మున్సిపాలిటీ నిధులు పక్కదారి పడితే పట్టించుకోరు, మున్సిపాలిటీ స్థలాల్లో తాజా, మాజీ రాజకీయ నాయకులకు చెందిన లీజులు ఉంటే పట్టించుకోరు కానీ పొద్దున్న లేస్తే చిరు వ్యాపారుల మీద పడటం ఏంటని గర్జించారు. అసలు నిరుపేదల కూటిరాలపై దాడులు చేయమని ఎవరు చెప్తున్నారని ప్రశ్నించ్చారు. నాగర్ కర్నూల్ లో పని చేస్తున్న అధికారులు ప్రజల కోసం పని చేసేటట్టు అయితేనే ఆ కుర్చీల్లో కూర్చోవాలనీ అలా కాకుండా రాజకీయ నాయకుల కోసం పనిచేసేట్టు ఐతే కండువాలు కప్పుకుని వారికీ నచ్చిన పార్టీల్లో జాయిన్ అవ్వాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారులు ఏ ఒక్కరికోసమే కాకుండా ప్రజలందరి కోసం పని చేయాలనీ డిమాండ్ చేశారు. అధికారులు కేవలం 2-3 సంవత్సరాలు పని చేసి ఇక్కడినుండి వెళ్ళిపోతారు యి సమయంలో పేదల మనస్సుల్లో స్థానం సంపాదించుకుని వెళ్లాలని, అలా కాకుండా పేదల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే - యి ప్రాంతంలో ఏ రాజకీయ పార్టీ మాట్లాడిన, మాట్లాడకపోయినా నిరుపేదల తరపున బిఎస్పీ పార్టీ ఎల్లప్పుడూ మాట్లాడుతుందని స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ఉన్న చిరు వ్యాపారులకు న్యాయం జరిగే బిఎస్పీ పార్టీ పోరాడుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే చిరు వ్యాపారుల సమస్యపై స్పందించి మాట్లాడి, చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా కానీ పక్షంలో చిరు వ్యాపారులకు న్యాయం కోసం అవసరం ఐతే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, నాయకులు పరుశరామ్, శంకర్, మధు, రాములు, శ్రీను, రాంచందర్, బిఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాంచందర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్ సంస్థ ద్వారా రైతులకు సేవలందిస్తున్న రమేష్ కు అభినందనలు..-

మంత్రి కొండా సురేఖ




లోకల్ గైడ్ :ఆసియాలోనే రెండవ అతి పెద్ద మార్కెట్ అయిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను దేవాదాయశాఖ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అపరాల యార్డ్ లోని పాషికంటి రమేష్ నేతృత్వంలో రైతులు మూస పద్ధతులను కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాలనే దృఢ సంకల్పంతో2016 లో నెలకొల్ప బడి గత 10 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థను మంత్రి కొండా సురేఖ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్, వారి సిబ్బంది మంత్రిని పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పాషికంటి రమేష్,మంత్రి కొండా సురేఖ మన అగ్రిటెక్ వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు.ఒక్కో స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పనిముట్ల గురించి అధినేత రమేష్ మంత్రి కొండా సురేఖకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూమన అగ్రిటెక్ ద్వారా విశిష్ట సేవలను అందిస్తూ రైతులకు ఎంతగాను తోడ్పాటును అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ యాజమాన్యాన్నీ అభినందించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకోని వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాట పట్టాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వరి నాట్లు వేయాలన్న ఇతర వ్యవసాయ పనులకు కూలీల కొరత చాలా ఎక్కువ ఉండి రైతులు ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నారన్నారుఆధునిక పరికరాలు వాడడం వలన ఆర్థికబారం తగ్గడమే కాకుండా రైతులకు అధిక దిగుబడి ఆశించే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు.తినే ఆహారం వల్లనో మరే ఇతర కారణాల వల్ల వ్యవసాయ పనులు చేయలేకపోవడం జరుగుతుంది.అలాంటి వాళ్లకు ఆధునిక వ్యవసాయ పరికరాలు చాలా ఉపయోగకరమైనవన్నారు.మన అగ్రిటెక్ లో ఆధునిక డ్రోన్ స్ప్రేయర్ ఇతర వ్యవసాయ పరికరాలు చిన్న సన్నకారు రైతుల నుండి పెద్ద వాళ్ళ వరకు అందరికి ఉపయోగ పడే పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఇంత పెద్ద మొత్తంలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ వారికి నా అభినందనలు అన్నారు.రైతులకు ఇలానే సహాయసహకారాలను అందిస్తూ వారికి ఆధునిక వ్యవసాయంలో మన అగ్రిటెక్ తోడ్పాటును అందించాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రభుత్వం తరపున ఎల్లప్పుడు తాము సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి,పిఏసిఎస్ చేర్మెన్ కేడల జనార్దన్ మార్కెటింగ్ శాఖ అధికారులు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు,పోలీస్ ఉన్నతాధికారులు,రైతులు, వ్యవసాయ ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు

# ఎస్.జి.ఎఫ్.ఐ. అండర్ 19 క్రీడాకారుల ఎంపికలు ప్రారంభం..

కార్యదర్శి నరెడ్ల శ్రీధర్ వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్.ఐ.) అండర్ 19 ఉమ్మడి వరంగల్ జిల్లా బాలబాలికలకు వివిధ పోటీల్లో నిర్వహించే క్రీడాకారుల ఎంపికల పోటీలు ప్రారంభమైనట్లు క్రీడల పోటీల నిర్వహణ కార్యదర్శి నరెడ్ల శ్రీధర్ సోమవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కరాటే,యోగ, బాస్కెట్బాల్,టగ్ ఆఫ్ వార్,టేబుల్ టెన్నిస్, మల్కంబ్,సాఫ్ట్ టెన్నిస్,గుట్కా,తంగ్ తా, మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఫిజికల్ డైరెక్టర్ రాజు నాయక్,కోచ్ లు పాపయ్య,శివకృష్ణ,విశ్వనాథ్ నాయుడు,దివ్య,అమీర్ పాషా,హుస్సేన్, మహ్మద్ అబ్బు,భరత్, దినేష్, రాజు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# బలవిహార్ పార్క్ పనులను పరిశీలించిన

-రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ సమీపంలోని బలవిహార్ పార్క్ లో జరుగుతున్న చివరి దశ పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ ఎంట్రన్స్ కమాన్, గ్రానైట్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. అలాగే పార్క్ చుట్టుప్రక్కల ఉన్న మట్టికుప్పలను వెంటనే తొలగించి, సుందరీకరణ పనులను తక్షణమే ప్రారంభించి, పార్క్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తన రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో రాము నాయక్ ఏర్పాటు చేసిన సంకీర్తన రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వానపల్లి హన్మంత్,జాకారం ఆంజినేయులు,జింకాల బసవైయ్య,తోట అవినాష్,తోట అశోక్,నవీన్,కిషన్ ,నాయక్,వడ్డే రాజు,వేమా రెడ్డి,శివ చారి,సాగర్,శంకర్ నాయక్,జయరాం నాయక్,దేవేందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్,గణేష్ నాయక్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర నగరంలో మా అమృతం కిచెన్, కేటరింగ్ ను ఎమ్మెల్యేతో

-కలిసి ప్రారంబించిన..కార్పొరేటర్ హమీద్ పటేల్



హైదరాబాద్, ,(లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల రాఘవేంద్ర నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మా అమృతం కిచెన్, కేటరింగ్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం లోని శిరీష్, ప్రవీణ్ లను అభినందించిన ఎమ్మెల్యే గాంధీ. ఉత్తమ నాణ్యతతో ప్రజలకు రుచికరమైన ఆహారం అందించేలా 'మా అమృతం కిచెన్, కేటరింగ్' మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలి అని ఆకాంక్షించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ కూడా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, సుద్దపల్లి విజయకృష్ణ, గోపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, రమణ, శ్రీనివాస్, రాజ్, వినోద్, మంజు, హేమ, సరస్వతి, జోషి, యాదగిరి, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మంత్రి తుమ్మల కృషి.. ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారంలి

రూ.200 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అద్భుత ప్రణాళికలతో మంచినీటి సరఫరా

8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు, 4 నెలలు పాలేరు జలాశయం నుంచి

గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా ఖమ్మం త్రీ టౌన్ కు మంచినీరు

ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా






, (లోకల్ గైడ్):అపర భగీరధుడు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ %+.ా అశీ%.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరధుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఆయన తపనతో ఈ ప్రణాళిక రూపుదిద్దుకోగా, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు.

### మున్నేరు, పాలేరు నుంచి నీటి సరఫరా... నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా

### మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు.

మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు.

గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ టౌన్ కు నీరు

గతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు.

### ఖమ్మం నగరానికి ప్రధాన వనరుగా లకారం ....

ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్ వ్యవస్థలు, ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది.

### ఖమ్మం అభివృద్ధికి పునాది

రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుంది. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుంది.మంత్రి తుమ్మల సంకల్ప ఫలితం గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు గారు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు గౌ. ముఖ్య మంత్రికి మరియు మంత్రి తుమ్మల గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ 3 వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):- జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా మహాసభ మంగళవారం ఉదయం 11:00 గంటలకు జయప్రదం చేయాలని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ ం తాండ్ర ఆనందం పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కారం కోసం మూడు సంవత్సరాల రాబోవు నిర్మాణం కోసం తదితర అంశాల పైన ఈ మహాసభ ఉంటుంది అని. తెలంగాణ ప్రభుత్వం భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా 12 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది ప్రమాద మరణం సహజ మరణం పూర్తి అంగవైకల్యం పక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రైవేటు భీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రయల్ బ్రేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 12వ నెంబర్ జీవోను విడుదల చేసిన రెండవ రోజు 1996 చట్టవేదంగా కార్మికుల సొమ్ము 346 కోట్లు బదిలీ చేశారు అడ్వైజరి బోర్డు కమిటీ లేకుండా అధికారులే ఈ తథాంగం నడపడం చట్ట వ్యతిరేకం ప్రభుత్వ పెద్దలు కొంతమంది అధికారులు కుమ్మక్కై ప్రైవేట్ భీమా కంపెనీలకు దోచిపెట్టి నిర్ణయం చేశారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు బెన్ఫిట్స్ అందించాలి 12 నంబర్ జీవోను సవరించి బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లను తిరిగి బోర్డులో జమ చేయాలని వారు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం సిఐటియు అనుబంధం భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ జరుగుతుంది ఈ మహాసభకు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు ముఖ్యఅతిథిగా వస్తున్నారు కావున జనగామ జిల్లా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల బతుకు ఆగమైంది ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆటో డ్రైవర్ల సమస్య తెలుసుకునేందుకు ఆటోలో ప్రయాణం

ఆటోలో ప్రయాణం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,




( లోకల్ గైడ్ షాద్ నగర్ ) బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా చేయాలని ఉద్దేశంతో జూబ్లీహిల్స్ లోని సోమాజిగూడ డివిజన్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆటోలో ప్రయాణం చేసి ఆటో డ్రైవర్లను వారి యొక్క సమస్యలను మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల బతుకు ఆగమైందని కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ ఉన్నారని,ఇప్పటివరకు 161 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్య చేసుకున్నారని దీని కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని చనిపోయిన కుటుంబాలకు ఇకనైనా సాయం చేయాలని ప్రతి ఆటో డ్రైవర్ కి ఏడాదికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని మరిచారని ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న హామీలను అమలు చేసితీరాలని లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రం మొత్తం ఉద్యమిస్తామని తెలియజేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి గొల్లపల్లి నాగయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు



జనగామ టౌన్ ( లోకల్ గడ్ ):- జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మంగళవారం గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ఇల్లు లేని వారికి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పటేల్ గూడెం లో బచ్చన్నపేటలో జనగామ పట్టణంలో గుడిసెలు వేసిన వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ఇల్లు కట్టించాలని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2500 ఇవ్వాలని పెళ్లి కానుక తులం బంగారం ఇవ్వాలని భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ విచ్చిన మాట ప్రకారంగా 12 వేల రూపాయలు అకౌంట్ లో జమ చేస్తానని రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు జమ చేయకపోవడం ఆంతర్యం ఏమిటి అని వారు ప్రశ్నించారు. ఉపాధి హామీలో రోజుకు 600 ఇవ్వాలని సంవత్సరానికి ?200 పని దినాలు కల్పించాలని మున్సిపల్ కేంద్రాలలో ఉపాధి హామీ పని కల్పించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జనగామ జిల్లా సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు పొతుకునూరి ఉపేందర్ గోసంగి శంకరయ్య సోమసత్యం వడ్లకొండ సుధాకర్ ఇంజ ఎల్లయ్య రాములు సంపూర్ణ పద్మ బాబు రాజు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.

- గుట్ట గుట్టలుగా దాచిన రేషన్ బియ్యం.
- పాలిషింగ్ యూనిట్ గోదాంలో లభ్యం.
- టాస్క్ఫోర్స్ పోలీసుల దాడులతో వెలుగులోకి.



లోకల్ గైడ్/తాండూర్: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని ఓ వ్యాపారి గుట్ట గుట్టలుగా గుట్టుగా నిల్వ ఉంచాడు. పక్కా సమాచారం అందుకున్న సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం ఆ గుట్టును రట్టు చేసింది. సుమారు 300



క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యాలాల్ ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బాణాపూర్ కు చెందిన మహేష్ అనే వ్యక్తి తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలో బషీర్ మీయా తాండాకు వెళ్లే కమాన్ సమీపంలో యాసర్ అర్ఫాత్ అనే వ్యక్తికి చెందిన పాలిషింగ్ యూనిట్ వద్ద ఉన్న గదుల్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. ఈ మేరకు సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించగా గదిలో బస్తాలను గుర్తించారు. వాటిని పరిశీలించగా 300 క్వింటాళ్ల వరకు ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో డీటీ ఫిర్యాదు మేరకు బియ్యం నిల్వ ఉంచిన మహేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు,తీసుకుంటున్న చర్యలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిసి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రిసెప్షన్ అధికారి,సిబ్బంది కి సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని,ముఖ్యంగా రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్,అనుమానితులపై నిరంతరం నిఘా పెట్టాలని అదేశించారు. సైబర్ నేరాలు,గంజాయి మత్తు పదార్థాలు,పోక్సో చట్టం,షీ టీం,భరోసా సెంటర్,100డయల్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లోని ఫైళ్ళు,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సై బి రామకృష్ణ,సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు. డిసిపి వెంట బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ తదితరులు ఉన్నారు

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారుజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం లోకల్ గైడ్:లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు




ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారుజిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారులక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారుపెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు మొబైల్ టాయిలెట్లువైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తుఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసిందిఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జినాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డితిరుపతి ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## 15వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూజలు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీలోని15వ వార్డు టేకులబస్తిలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నాయకులు కన్నూరి వెంకటేష్ ఆద్వర్యంలో ఇండ్ల నిర్మాణం కోసం సోమవారం భూమి పూజలు చేసారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం ఇల్లు లేని లబ్ధిదారులందరికీ అందుతాయని, పేదలందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముందుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చిన సందర్భాలు లేవని అన్నారు. తమ ప్రజాపాలన ప్రభుత్వం హయాంలో పేదలకు పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోగాల రవి కుమార్,మోదుంపల్లి కిరణ్,బత్తుల రితీష్ కుమార్,కన్నూరి రాయలింగు,వంశీ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అందుగుల రజిత,రమేష్ బస్తి వాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి.దయాకర్ రావు ఆదేశాల మేరకు పార్థివదేహాన్నికీ పూలమాల వేసి నివాళులర్పించారు



లోకల్ గైడ్ పెద్ద వంగర మండలం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాకనాటి సోమా రెడ్డి మరణించగా వారి పార్థివదేహాన్నికీ పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు. అయిలయ్య . పాల్గొనవారు పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,పాకనాటి సునీల్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల ఉపాధ్యక్షుడు కనుకుట్ల వెంకన్న,మండల నాయకులు శ్రీరాం సుధీర్,సల్దండి సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపెల్లి విజయ్ పాల్ రెడ్డి,మాజీ పసులేటి వెంకటరామయ్య, బోదపల్లి అశోక్,అనపురం రవి,నిమ్మల శ్రీనివాస్,రాంపాక నారాయణ, జటోతు రెడ్యా నాయక్,దరావత్ దేవేందర్,శివరాత్రి సోమనర్సు,కూతురు అనుదీప్,అనపురం రాజు,దర్మరపు యాకయ్య, అంగోతు శంకర్,మంకలి యాకయ్య, జటోత్ శంకర్, జటోతు వెంకన్న,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న చలో ఎటునగరం పోస్టర్లు రిలీజ్ చేసిన చర్ల జేఏసీ



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం అంబేద్కర్ సెంటర్ నందు చర్ల మండల జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ వైస్ చైర్మన్ కంగాల అభి కార్యదర్శి కారం నరేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుం దెబ్బ, గోండ్ వాన సంక్షేపరిషత్, నాయక్ కోడ్, ఉపాధ్యాయుల సంఘం,మూలవాసి, మానవాక్కుల పరిరక్షణ వేదిక, ఉద్యమకారులు, వివిధ రాజకీయ,ఉద్యమకారుల ఆధ్వర్యంలో చలో ఎటునగరం నవంబర్ 3న చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టి జాబితా నుంచి తొలగించాలని, పోస్టర్లను రిలీజ్ చేసి చర్ల ఆదివాసి గ్రామాలు గుడాల నుంచి భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడెమ్ విజయ్ రావు, శ్యామల రామారావు, తోకల లక్ష్మీపతి, గుర్రం వీరభద్రం, బెండబైనా సర్వేశ్రావు,, కనితి మురళి, సోడి ప్రదీప్ అల్లూరి, శ్రీను గుండి చిట్టిబాబు, గొంది శోభన్ బాబు, తాటి శ్రీను, పోడియం వెంకటేశ్వర్లు, కారం సురేష్, పాండురాజు, తుర్రం నాగరాజు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కుర్సం సమ్మకకు . ఆమె మనకు అందించిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్లాలని

ఎస్.కె మదార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు...



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామగుండల గ్రామానికి చెందిన కుర్సం సమ్మక (90) అనారోగ్యంతో ఈరోజు సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. కుర్సం సమ్మక్కకు పదిమంది సంతానం ఇందులో ఆరుగురు సంతానం ఇప్పటికే మరణించినారు. ఈ సంతానంలో చిన్న కుమారుడైన కుర్సం అశోక్ తన చిన్న వయసులోనే ప్రజా ఉద్యమంలోకి వచ్చి 42 సంవత్సరాల పాటు రహస్యంగా అజ్ఞాత జీవితం గడిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కామ్రేడ్ కుర్సం సమ్మకకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తరుపున ఎర్రజెండా కప్పి నివాళులర్పించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్ర మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కె అనంతరెడ్డి మాట్లాడుతూ.... కుర్సం సమ్మక ఈరోజు మరణించారు సమ్మక కుటుంబం నుండి విప్లవ మార్గంలో తన చిన్న కొడుకుని పంపించి ప్రజా ఉద్యమంలో పనిచేసే విధంగా ప్రోత్సహించింది అన్నారు. తన కొడుకు కామ్రేడ్ అశోక్ అజ్ఞాతంలో ఉండగా పోలీస్ వాళ్లు అనేక విధాలుగా మానసికంగా చిత్రహింసలకు గురిచేసిన మొక్కవోని ధైర్యంతో తన కుమారుని జాడ చెప్పకుండా విప్లవోద్యమానికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలబడ్డారని అన్నారు. పోలీస్ నిర్బంధాన్ని తట్టుకోవడం కోసం గ్రామం వదిలి ఇతర గ్రామాలలో కామ్రేడ్ సమ్మక్క తల దాచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. కామ్రేడ్ సమ్మక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆమె మనకు అందించిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్లాలని అలాంటప్పుడే ఆమెకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడం మల్లేష్, తన సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఊక్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరు శ్రీనివాస్, పార్టీ ప్రజాసంఘాల జిల్లా రాష్ట్ర నాయకులు ఎస్.కె మదార్, బండపల్లి వెంకటేశ్వర్లు, బానోత్ రామ్ సింగ్, ఎస్ కవిత, కే భాస్కర్ రెడ్డి, ఆరెం కోటమ్మ, హెచ్ యాకయ్య, రామచంద్రు, గణేష్, శివ, నారాయణ, బుజ్జయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు. విప్లవభివందనాలతో. ఎస్.కె మదార్ %×ఖీఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు...

## ఆటోల్లో మరిచిన నగలు, నగదు

-యజమానులకు అందజేసిన..

ఏసిపి శ్రీనివాస్ కుమార్, సిఐ జగన్నాథం





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలోని రామచంద్రాపురం పోలీసులు చొరవతో రెండు వేర్వేరు ఘటనలలో ఆటోల్లో మరిచిపోయిన విలువైన వస్తువులు బాధితులకు సురక్షితంగా అందజేశారు. జ్యోతి నగర్కు చెందిన మధులత పఠాన్ చేరు నుండి ఆటోలో ప్రయాణించి





దిగి వెళ్లిన తర్వాత ఆటోలో 15 తులాల బంగారు నగలు 15 వేలు నగదు మరిచినట్లు గుర్తించి పోలీసులను సంప్రదించారు. ఆర్ సి పురం సిఐ జి.జగన్నాథ్ ఆదేశాల మేరకు సిసిటివి ఆధారంగా కానిస్టేబుల్ ఎండి షకీల్ ఫుటేజ్ ద్వారా ఆటోను గుర్తించి బాధితురాలికి వస్తువులు అందజేశారు. మరో ఘటనలో, సంగారెడ్డికి చెందిన హర్షిని చౌదరి పఠాన్ చేరు నుండి బీరంగూడ కమాన్ వద్ద ఆటో దిగిన తర్వాత బ్యాగ్ మరిచి పోయిన విషయం తెలుసుకుని పోలీసులను సంప్రదించగా, అదే విధంగా సిసిటివి ఆధారంగా ఆటోను గుర్తించి, ఆమెకు సుమారు 1 కిలో వెండి వస్తువులు రూ.2 వేల ఆరు వందలు సురక్షితంగా తిరిగి అందజేశారు. బాధితులు రామచంద్రాపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటోలను గుర్తించి వస్తువులు తిరిగి అందజేసిన కానిస్టేబుల్ ఎండి షకీల్ ను మియాపూర్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ కుమార్, సిఐ జగన్నాథ్, ఎస్ఐ లను అభినందించారు.

## పలు కుటుంబాలకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరామర్శ



ఖమ్మం,: లోకల్ గైడ్ :ఖమ్మం: నగర పరిధిలో పలు కుటుంబాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం పరామర్శించారు. రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావుకు ఇటీవల శస్త్ర చికిత్స జరగగా.. వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కాపా ఆదినారాయణ, దీప్లా, కొమురయ్య, కేతినేని సీతారామయ్య, సురగాని గోపయ్య, బాగం లక్ష్మీనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ముస్తఫా నగర్ లో..: మటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ మోహినుద్దీన్ తల్లి ఇటీవల చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శించారు. అండగా ఉంటామని అభయమిచ్చారు. 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ నివాసానికి వెళ్ళి.. ఇటీవల కంటి ఆపరేషన్ జరిగిన ఆయనను ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చల్లా ప్రతిభారెడ్డి, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, చల్లా రామకృష్ణారెడ్డి, మైనారిటీ నాయకులు మాజీద్, గురుమూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రసవం తర్వాత బాలింత మృతి.

- వైద్యుల నిర్లక్ష్యమంటూ బాధితుల ఆందోళన.
- తాండూర్ ఎంసిహెచ్ ఆస్పత్రిలో ఘటన.
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు.



లోకల్ గైడ్/తాండూర్: ప్రసవం తర్వాత బిడ్డకు ప్రాణం పోసిన ఓ బాలింత మృతి చెందిన ఘటన యలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై విట్టల్ రెడ్డి, బాధితుడు పిచ్చకుంట్ల ఆనందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన రజిత(30) రెండవ కాన్పు కోసం కోసం ఈనెల 25వ తేదీన తాండూరులోని మాత శిశు ఆసుపత్రిలో చేరింది. అయితే 26వ తేదీ (ఆదివారం) రెండవ కాన్పులో పాపకు జన్మనిచ్చింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత అనారోగ్యంగా ఉన్న రజితకు మెరుగైన చికిత్స అవసరమైంది. ఈ నేపథ్యంలో డ్యూటీలో ఉన్న నర్సు ఇంజక్షన్ ఇవ్వగా, కొద్దిసేపటికి మృతి చెందినట్లు వారు తెలిపారు. అయితే విధుల్లో ఉన్న నర్సు సరియైన వైద్యం అందించకపోవడం వలన తన భార్య చనిపోయినట్లు బాధితుడు తెలిపారని ఎస్ఐ విట్టల్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా బాధితుడు పిచ్చకుంట్ల ఆనందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## వరి, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాల్లో ఎక్కడ పత్తి మొక్కజొన్న రైతులకు నష్టం వాటిల్లకుండా అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉంటూ రైతుల నుండి పత్తి మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను అత్యంత వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టర్లతో అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా అన్ని చర్యలూ చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులకు వర్షాల వల్ల ధాన్యం తడిసి నష్టం జరగకుండ కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలనీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోళ్లు జరగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులతో మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సేకరించే ధాన్యం వర్షంలో తడవకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వచ్చే రెండు రోజులు తుఫాన్ కారణంగా వర్షం తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అధికారులు రైతులకు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షంలో ధాన్యం తడవకుండా రైతులకు అప్రమత్తం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై విమల, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, మార్క్ ఫీడ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మీడియా సమావేశం

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యేలు నాగరాజు, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు బల్మూరు వెంకట్, అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్ యాదవ్ పాల్గొన్నారు.



హైదరాబాద్ అక్టోబర్ 27 : (లోకల్ గైడ్)నేను చేసిన సవాలుకు తోక ముడిచావు దమ్ముంటే నా సవాలును నువ్వే స్వీకరించుఎవరినో పంపించడం కాదు బందిపోటు దొంగలకు మించిన దొంగలు మీరేమేము కాదు దండుపాళ్యం బ్యాచ్ మీరేకేటీఆర్, హరీష్ రావు లపై మంత్రి అడ్లూరి ఫైర్మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కామెంట్స్ హరీష్ రావు కాంగ్రెస్ కేబినెట్‌ను "దండుపాళ్యం బ్యాచ్" అని పిలవడం దురదృష్టకరం...సిగ్గు చేటు..

### మేము కాదు దండుపాళ్యం బ్యాచ్...

మీరు పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకొని స్టువర్ట్‌పురం దొంగలకు మించిన బంధి పోట్లు..కాబట్టి మీరే దండుపాళ్యం ముఠా సభ్యులు.. మీరు పది ఏళ్లు మంత్రిగా ఉండి దండుపాళ్యం బ్యాచ్ ను నడిపించింది నువ్వు , నీ బామర్ది, మీ మామ కేసీఆర్ లు దండుపాళ్యం ముఠా నాయకులు..

### దళితులు, బలహీన వర్గాలు ఉన్న క్యాబినెట్‌ను అవమానపరచడం సిగ్గుచేటు.

ఇది కేవలం ప్రభుత్వాన్ని కాదు ు తెలంగాణ దళితులను అవమానపరచడం. సిద్ధిపేట దేవాలయంలో చర్చకు సవాల్ విసిరినప్పుడు రానని తోక ముడిచావు, హరీష్ రావు !ధైర్యం ఉంటే, మళ్లీ రా %-% ప్రజల ముందే చర్చిద్దాం. దళితుల మీద తుపాకులు పెట్టి బెదిరించిన రోజులు గుర్తున్నాయా హరీష్ రావు?ఇక తెలంగాణ ప్రజలు భయపడే రోజులు లేవు. మేము కేసీఆర్ లాంటి వెన్నుపోటు రాజకీయాలు చేయం.నేను కాంగ్రెస్ జెండా, ప్రజా విశ్వాసం మీద నిలబడిన వాడిని. హరీష్ రావు ఎమ్మెల్యేలకు ఫండ్లు ఇవ్వలేదని మీ మరదలు కవితే చెప్పింది నిజం కాదా?కేబినెట్ విషయాలు వ్యక్తిగత దురుద్దేశాలతో బయటపెడుతున్నావు. మీరు పదేళ్లు "మేమే రాజులు మేమే మంత్రులు" అంటూ పాలించారు.ఇప్పుడు ప్రజలు మీకు తీర్పు ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్ లు ఇంకా రాజుల్లా ఫీల్ అవుతున్నారు కానీ ప్రజలు డిసెంబర్ 2023లోనే మిమ్మల్ని భూస్థాపితం చేశారు. ఇప్పుడు నీ పార్టీ లేదు హరీష్ ు నీ అయ్యా తరమూ లేదు.ప్రజలు మీ పార్టీని పాతాళానికి నెట్టేశారు! మంత్రి వర్గాన్ని దండుపాళ్యం అంటావా?అసలు ఈ రాష్ట్రాన్ని దోచుకున్నది మీరే ు మీరు "స్టువర్ట్‌పురం దొంగలకంటే మించిన బందిపోట్లు!" కాళేశ్వరం అవినీతి, అసైన్డ్ భూముల కబ్జా, లిక్కర్ దందాలు ఇవన్నీ దండుపాళ్యం కంటే ఘోరమైన దోపిడీలు. నీ చెల్లి కవిత తీహార్ జైలులో ఎందుకుందో ప్రజలందరికీ తెలుసు.మీరు దోచుకున్నదంతా న్యాయస్థానం ముందు బయటపడుతుంది. రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారు మంత్రులను గౌరవిస్తున్నారు కేసీఆర్ లాంటి అధికారం దుర్వినియోగం లేదు. మా కేబినెట్‌లో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంది.మీరు ప్రగతిభవన్ గేట్ల దగ్గరే మంత్రులను నిలిపి పెట్టినవారు. మీ యాసతో అబద్ధాలకే శక్తి తెస్తున్నావు కానీ ఇప్పుడు ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారు. మేము ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశాం మీ అప్పుల మధ్య కూడా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి మీద దురుద్దేశాలు ఆపాదించడం ఆపు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను సమానంగా చూసే ప్రభుత్వం మాది. నేను దళితుని, సాధారణ కార్యకర్త స్థాయి నుండి జిల్లా పరిషత్ చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎదిగాను.రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చాను. మంత్రి వర్గం, సీఎంపై చేసిన వ్యాఖ్యలపై మీరు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.లేకపోతే ప్రజలే సమాధానం చెబుతారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కామెంట్స్మంత్రి వర్గాన్ని "దండుపాళ్యం" అని పిలిచిన కేటీఆర్, హరీష్ రావు మీరు బందిపోట్లు, దోపిడీదారులు! తెలంగాణ ఉద్యమ కారులమని చెప్పి ఇప్పుడు అదే రాష్ట్రాన్ని అవమానపరుస్తున్నారు. నాలుగు ఎస్సీలు ఉన్న కేబినెట్‌ను కించపరచడం దారుణం.దళిత ప్రజా ప్రతినిధులుగా హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు స్వేచ్ఛ ఇచ్చి, పాలనపై గ్రిప్ పెంచుతున్నారు.ఆ స్వేచ్ఛ మీ పాలనలో ఎక్కడ ఉంది? మీరు ఆటో కార్మికులను పట్టించుకోలేకపోయారు.వారందరూ ఇప్పుడు కాంగ్రెస్ వైపు వచ్చారు.లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం బావ%-%బామ్మర్దులు వీధి నాటకాలు ఆడుతున్నారు.సొంత చెల్లిని పట్టించుకోని వారు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు!తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రేవంత్ రెడ్డి కలలోకే వస్తే కేటీఆర్%-%హరీష్ రావు లకు భయం వేస్తోంది!బిఆర్ఎస్ దండుపాళ్యం బ్యాచ్‌కు నాయకుడు హరీష్ రావే.2023లో గెలుస్తామని అనుకున్నారు కానీ అసలైన మొగోడు రేవంత్ రెడ్డి గెలిచాడు! ఇప్పుడు పామ్ హౌస్ చుట్టూ దెయ్యాల్లా తిరుగుతున్నారు. దళిత బంధు చెక్కులు ఇచ్చి, వాటిని అమ్ముకున్నది మీ ఎమ్మెల్యేలే. కవిత జయలలిత అనుకుంటుంది కానీ అసలు శశికళలా మారింది! టిఆర్ఎస్ పేరు మార్చి బి ఆర్ఎస్ పెట్టి దేశమంతా లిక్కర్ దందా చేసారు. మాల మాదిగలు కలసి మీకు బొంద పెట్టారు ఇదే ప్రజా తీర్పు!ఎంపీ అనిల్ యాదవ్సలీం పెక్ గాళ్లు కాంగ్రెస్ గురించి మాట్లాడే స్థాయి లేదు!కేటీఆర్ "బైగాన్ బాత్" అన్నా ు ఓడిపోయాక మీ బైగాన్ ఎక్కడుందో చూపిస్తాం. హైదరాబాద్ ప్రజలను మోసం చేస్తే, ప్రజల తీర్పు తప్పదు.మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడండి!వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజులి హరీష్ రావు తాటి చెట్టు లాగా పెరిగి ఇప్పుడు మమ్మల్ని "దండుపాళ్యం" అంటున్నాడు!మీరు డకైట్లు, రాబర్ బ్యాచ్ %-% తెలంగాణ ప్రజలు మీ అసలు ముఖం చూశారు.లి లలిత్ మోడీ, విజయ్ మాల్యా కూడా మిమ్మల్ని చూసి సిగ్గుపడతారు.దోచుకుని పారిపోవడం మీకు బాగా తెలుసు. పింక్ గొఱ్ఱెలు పామ్ హౌస్‌లో దాక్కుని అబద్ధాలు మాట్లాడుతున్నారు.కానీ ఇప్పుడు మా దళిత ఎమ్మెల్యేలు సమాధానం ఇస్తారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేసీఆర్ కుటుంబం దోచుకుని రంగం చెప్పే పరిస్థితి లేదు.ఎస్సీల దళిత బంధు, బీసీల గొర్రెల పథకాలు ు అన్నీ దోపిడీ! గ్రూప్%-%1 ఉద్యోగాలు అమ్ముకున్నారు, మైనారిటీలను మోసం చేశారు. రెండు ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసింది.కానీ మీరు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్‌ను స్వీకరించకుండా పారిపోయిన హరీష్ రావు..ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తప్పుదారి పట్టించడానికి డ్రామాలు చేస్తున్నారు. కానీ ఈ డ్రామాలు ఇక నడవవు!



# ఆత్మ కమిటీ చైర్మన్- కొండం రవీందర్ రెడ్డి ప్రమాణస్వీకారం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):సోమవారం రోజున నూతనంగా ఎన్నికైనకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయితిరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) విచ్చేసి కోడం రవీందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు,ఇట్టి కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి భగవాన్ రెడ్డి, హాజరై రవీందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రం డి ఎల్ ఆర్ గార్డెన్ లో ఆత్మ కమిటీ చైర్మన్ గా కొండం రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆత్మ చైర్మన్ కు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ , గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, బి సి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం.

## - ఘాజీపూర్ లో నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే.

## - స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు సమస్యకు పరిష్కారం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామంలో గత 15 రోజుల నుంచి తాగునీటి కష్టాలు ఎదుర్కొన్న కాలనీవాసుల సమస్యకు పరిష్కారం లభించింది. ఆదివారం ఆయా దినపత్రికలో ప్రచురించిన కథనాలకు స్థానిక నాయకులు స్పందించి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో నాయకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తక్షణమే స్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్ వెహికల్ పంపించి రిపేర్ చేయించారు. అనంతరం స్థానిక నాయకులు మాజీ కోఆప్షన్స్ సభ్యులు నసీర్ మాట్లాడుతూ... గ్రామంలో కొద్దిరోజులుగా నీటి సమస్య ఉన్న విషయం వాస్తవమే.ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణ స్పందించి సమస్యను పరిష్కరించారు.కాగా గ్రామంలో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసాని ఇచ్చారు. అయితే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గ్రామస్తుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుశీల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవ లక్ష్మి షాపింగ్ మాల్‌లో బంపర్ డ్రా,యాజమాన్యానికి ప్రశంసలు

విజేతను ప్రకటించిన మేయర్ గుండు సుధారాణి





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గత నెలలోబతుకమ్మ-దసరా - దీపావళి పండుగల సందర్భంగా వరంగల్ వైభవలక్ష్మి షాపింగ్ మాల్ లో ఆఫర్ ప్రకటించారు.నేడు వరంగల్ చౌరస్తాలోని వైభవ లక్ష్మి షాపింగ్ మాల్‌లో బతుకమ్మ దసరా - దీపావళి పండుగల సందర్భంగా నిర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమాన్ని జిడబ్ల్యుఎంసి మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకు అందిస్తూ, ఇలాంటి బహుమతులను డ్రా లో ప్రకటించిన షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇంతకు ముందు మొదటి బహుమతి ఒక కిలో వెండి, రెండవ బహుమతి టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం గెలుచుకున్నారని వివరించారు. అనంతరం డిజిటల్ పద్ధతి లో డ్రా తీశారు. వరంగల్ దేశాయిపేటకు చెందిన డి. రజనీ కుమార్ కూపన్ నంబర్ యు886 ను బంపర్ డ్రా ఆల్టో కారు విజేత గా మేయర్ గుండు సుధారాణి ప్రకటించారు. విజేత డి. రజనీ కుమార్ కు మేయర్ ఫోన్ ద్వారా సమాచారం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైభవలక్ష్మి షాపింగ్ మాల్ డైరెక్టర్లు ప్రదీప్, హరీష్, రిషిత, సూరజ్, ఇంచార్జ్ గుండా శ్రీనివాస్, కార్పోరేటర్ పల్లం పద్మ రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విధి నిర్వహణలో భాగంగా అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు అన్నారు.పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన్ టౌన్ పోలీస్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు విద్య తోనే జీవితంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందవచ్చు అని తెలిపారు.విద్యార్థి దశలో చెడు స్నేహాలు చేయకుండా మంచి నడవడికను కలిగి ఉండి క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ఎలాంటి మత్తు మారక ద్రవ్యాలకు అలవాటు కాకుండా వాటి వల్ల జరిగే దుష్ప్రయోజనాలను వివరించారు.ఆంటీ డ్రగ్స్ ఆవశ్యకతను వివరించి,వాటిని నివారించడంలో పోలీస్ పాత్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది,కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# అమీన్పూర్ పెద్ద చెరువులో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఛట్ పూజా

-పాల్గొన్న..మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ఉత్తర భారతీయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

## మిడ్జిల్‌లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ అక్టోబర్ 27 (లోకల్ గైడ్):రైతుల సమస్యలను సమర్థవంతంగాపరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు సోమవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ...రైతుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు రైతులు తమ పంటలను సరైన ధరకే అమ్ముకునే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఈ కొనుగోలు కేంద్రాలు రైతులకు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. మండల కేంద్రంలో సదుపాయాలను పరిశీలించిన అనంతరం, అధికారులు రైతులకు త్వరితంగా చెల్లింపులు జరపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ తంగిళ్ల అల్వాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఎండి గౌస్ సాయిలు మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఆదాం ఎండి జహీర్ ఎండి ఉస్మాన్ కోట్ల పర్వతాలు మల్లయ్య లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ



లక్షెట్టిపేట లోకల్ గైడ్:లక్షెట్టిపేట, అక్టోబర్ 27: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపతి సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పని చేయడమే పోలీస్ గొప్పతనమన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ సమాజ హితం కోసం పని చేసి ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని వివరించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర మరువలేనిదన్నారు. నేటి సమాజంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ న్యాయం వైపే నడుస్తుందని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు అమర పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతులకు న్యాయమైన ధరలురైతుల కోసం మరో ముందడుగు

రాణిపేట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ అక్టోబర్ 27(లోకల్ గైడ్):రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పత్తి రైతులు సరైన ధర పొందే విధంగా సి సి ఐ ద్వారా నేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తె జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు సోమవారం మిడ్జిల్ మండలంలోని రాణిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పత్తి రైతులు సరైన ధర పొందే విధంగా సీసీఐ ద్వారా నేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా తమ పత్తిని విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు.అంతేకాకుండా, రైతుల పంటలకు న్యాయమైన మద్దతు ధర లభించేలా స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు, సింగిల్ విండో చైర్మన్‌లు, రైతు సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్చర్ల లో అక్రమ కలప. ఇష్టాను సారంగా వృక్షాలను నేల మట్టం చేస్తూ. యథేచ్ఛగా అక్రమ కలప తరలింపు.



జడ్చర్ల అక్టోబర్ 27 (లోకల్ గైడ్):జడ్చర్ల సరిహద్దు ప్రాంతంలోని అనుమతులు లేకుండా ఇస్తాను సారంగా వృక్షాలను నేలమట్టం చేస్తూ యాతెచ్చగా అక్రమ కలపను తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి నిత్యం పదుల సంఖ్యలో అక్రమార్కులు కలపను యతెచ్చాగా తరలిస్తున్నారు. వృక్షాలను నరకాలంటే ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతులు పొందవలసి ఉంటుంది. కానీ ఇదేమి పట్టనట్లు ఆటవి శాఖ అధికారుల అండదండలతో ప్రభుత్వానికి రుసుము చెల్లించకుండా నిత్యం వందలాది చెట్లను నరికేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వం చెట్లను నరకరాదని నరికిన వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేస్తున్నా అక్రమార్కులు మాత్రం యతెచ్చాగా కలప దందను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కలప వ్యాపారంపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..నిబంధనలు. ప్రభుత్వం నియమ. నిబంధనాలతో ప్రకారం రైతు పొలాలలో. రహదారులు. కొండల్లో చెట్లు నరికి వేయాలంటే వోల్టా చట్టం ప్రకారం సర్వేనెంబర్ తో సహా తాసిల్దార్ కు దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి. అనంతరం రెవిన్యూ అధికారులు పరిశీలించి అటవీ అధికారులకు నివేదిక పంపించాలి. అధికారులు అనుమతి కోసం రూ.400. చలానా చెల్లించి 2 శాఖల ఆముదం లభించాకే చెట్లు నరికి తరలించే అవకాశం చేయాలి. క్షేత్రస్థాయి అధికారులుకు ప్రజలు దరఖాస్తు చేస్తున్న దాఖలాలు లేవు. అడ్డగోలుగా చెట్లను నరికి వ్యాపారం చేస్తున్నారు.

# బుగ్గ దేవాలయంలో వైభవంగా కార్తీక ఉత్సవాలు...

భారీగా పోటెత్తిన భక్తులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం కార్తీక ఉత్సవాలను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.అర్చకులు సతీష్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య రాజ రాజేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు చేశారు.ఈ సందర్భంగా మహిళలు ఆలయం వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి ఆ మహా శివునికి పూజలు చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మొదటి సోమవారం భక్తులు బుగ్గకు పోటెత్తారు.భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారులు షామియానాలు ఏర్పాటు చేశారు.పరిశుభ్రమైన నీటితో కోనేరును స్నానాలకు సిద్ధం చేశారు.ఆలయ సమీపంలోని నాగులమ్మ గుడి,భక్తాంజనేయ దేవాలయాన్ని ప్రత్యేక పూజలతో సిద్ధం చేశారు.బెల్లంపల్లికి చెందిన శ్రీవాసవి భజన బృందం,సహాయక సంఘం సభ్యులు ప్రత్యేక భజనలు నిర్వహించారు.గర్భగుడిలో రాతి శివలింగానికి ప్రత్యేక ఆరాధన చేసి అర్చకులు సతీష్ శర్మ సమక్షంలో అన్నదాత మిడిల్ రాజశేఖర్,మాధురి దంపతులు (మందమర్రి)అన్న పూజ నిర్వహించారు.ఈ పూజల్లో తాండూర్ మాజీ ఎంపిపి బుగ్గ దేవాలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి,ఎండోమెంట్ అధికారి జి బాపిరెడ్డి,బుగ్గ రాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ

మంగళవారం -28- అక్టోబర్,- 2025

## భద్రాచలం నుండి చర్ల వరకు ప్రధాన రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలి

బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ సూచన మేరకు చర్ల మండలంలో దారుణంగా దెబ్బతిన్న ప్రధాన రహదారుల వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా, రోడ్లు దారుణంగా దెబ్బతిన్నా కనీసం పట్టించుకోవడం లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయలేక పోతున్నారని, ఇకనైనా తక్షణం స్పందించి భద్రాచలం నుండి చర్ల వరకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, డివిజన్ సోషల్ మీడియా నాయకులు పంజా రాజు, ఎస్ టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవి, బీసీ సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వర రావు, యూత్ అధ్యక్షులు అంబోజి సతీష్, మండల యూత్ నాయకులు మెంతుల నాగరాజు, తడికెల బుల్లెబ్బాయి, గధంశెట్టి కిషోర్, పవన్, సాంబ, వంశీ, మచ్చా సుధాకర్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 13,14 తేదీలలో ఏపిఆర్జేసి లో స్వర్ణోత్సవాలు సమావేశంలో పూర్వ విద్యార్థులు, స్వర్ణోత్సవ కమిటీ బాధ్యులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి (ఆంధ్రప్రదేశ్ గురుకుల సైవాస్య కళాశాల) డిసెంబర్ 13, 14 తేదీలలో నాగార్జున సాగర్ విజయపురి సౌత్ లో నిర్వహిస్తున్నామని నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీ స్వర్ణోత్సవ కమిటీ బాధ్యులు, పూర్వ విద్యార్థులు సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ కళాశాల




స్థాపించబడిందని, గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థాపించడంలో పీవీ పాత్ర అనిర్వచనీయంమైనదని పేర్కొన్నారు. ఇంటర్ బైపిసి, ఎంపీసీ, సిఈసి గ్రూప్ లకు చెందిన విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి, సమాజానికి ఎంతో మంది వివిధ రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన ఘనత ఏపీఆర్జెసి కి సొంతమని వివరించారు. నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీ స్వర్ణోత్సవాలలో భాగంగా డిసెంబర్ 13 న గురువులకు సత్కారము, క్యాంప్ ఫైర్, 14 న స్వర్ణోత్సవ సభ, ఆత్మీయ సమ్మేళనం లో పూర్వ విద్యార్థులందరూ వీలు చేసుకొని, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ మారెళ్ళ అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్, హనుమకొండ జిల్లా పరకాల ఆర్ డి ఓ డాక్టర్ కన్నం నారాయణ, చార్టెడ్ అకౌంటెంట్ చంచల్ అగర్వాల్, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ స్వామి, వెటర్నరీ డాక్టర్ పల్లె రాజు, డాక్టర్ గన్ను కృష్ణమూర్తి పాల్గొని ఆహ్వాన పోస్టర్ ను ఆవిష్కరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తోందని రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన

కాంగ్రెస్ ఎమ్మెల్సీ లు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్,

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్,

మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి.




హైదరాబాద్ అక్టోబర్ 27 :(లోకల్ గైడ్ ప్రతినిధి)బల్మూర్ వెంకట్.. ఎమ్మెల్సీమేం ఏం చేసినా చెల్లుతుందన్న అహంకారంతో బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది..బీఆర్ఎస్ మీడియా నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లో అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు..మీడియా అన్నప్పుడు అన్ని పార్టీలకు సంబంధించిన ప్రచారం గురించి రాయాలి..నమస్తే తెలంగాణ, టీ న్యూస్ కేవలం బీఆర్ఎస్ వార్తలు మాత్రమే ఇస్తున్నారు..నమస్తే తెలంగాణ, టీ న్యూస్ ల్లో వచ్చే వార్తలను అడ్వటైజ్మెంట్ గా ల పరిగణించి బీఆర్ఎస్ అభ్యర్థి ఖర్చు గా చూడాలి..మీడియా మానిటరింగ్ కమిటీ ఆమోదం లేకుండా ఎలాంటి వీడియోలు ప్రచారం చేయడానికి వీలులేదు..అన్ని ఆధారాలతో రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాదు చేశాం.. తప్పుని సరిగా చర్యలు తీసుకుంటారని నమ్ముతున్నాం.. మేం కూడా కేసీఆర్ చరిత్ర అంతా తవ్వి తీస్తాం..శ్రీ గణేష్ , ఎమ్మెల్యే కంటోన్మెంట్..ఎన్నికలు పారదర్శకంగా




జరగాలి.. నిబంధనల ఉల్లంఘన జరగడానికి వీల్లేదు..బీఆర్ఎస్ పార్టీ అనేక ఉల్లంఘనలకు పాల్పడుతోంది.. బీఆర్ఎస్ అభ్యర్థి ఫోటో పెట్టి పోలింగ్ స్లిప్పులను పంచి పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఇప్పటికే జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకున్నారు.. బీఆర్ఎస్ పైన తప్పుడు ప్రచారం చేయాల్సిన అవసరం మాకు లేదు.. ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ అభ్యర్థికి ఉంది.. అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి కూడా అక్రమాలకు పాల్పడుతోంది.. బీఆర్ఎస్ పార్టీ దొంగతనంగా పోల్ చిట్టి లు పంచుతోంది...కేటీఆర్ పొంకనాలు కొడుతున్నాడు.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓడిపోవాలని కేటీఆర్ చూస్తున్నట్టున్నాడు.. ఓడిపోతామని తెలిశాక బీఆర్ఎస్ అనేక పిచ్చి నాటకాలు చేస్తోంది..

## అధిక వర్షపాతంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న పత్తి, వరి చేలను తూరుబాక, రామకృష్ణాపురం, వైట్ నాగరం, బండారుగూడెం ప్రాంతాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వరిచేలో ఎండాకు తెగులు వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఇప్పుడు కోతల సమయంలో వర్షాలు పడటం వల్ల చేలు పడిపోయి రైతులు దెబ్బతినే పరిస్థితి ఉందని, పత్తిచేలో పండాకు తెగులు వల్ల 5, 6 క్వింటాలు వచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. ఇప్పుడు తీసిన పత్తిని వ్యాపారస్తులు తేమ ఎక్కువ ఉందని, వర్షాలకు తడిచింది రూ 4,000కు మించి రేటు పెట్టట్లేదన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ 8,110 లు ఉంటే కనీసం సగం కూడా చేతికి రాని పరిస్థితి ఉందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం లెక్క కడితే రూ 10, 075 లు వస్తుందని, ఈ రేటును పత్తి రైతులకి క్వింటాకు ఇవ్వాలని, తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. కపాస్ కిసాన్ యాప్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిలో బుక్ చేసుకోకుండా సీసీఐ కేంద్రానికి తీసుకెళ్తే పత్తిని దిగుమతి చేసుకోకపోవడం కరెక్ట్ కాదని అన్నారు. దీనిలో స్లాట్ బుక్ చేసుకుని అదేరోజు పత్తిని తీసుకువెళ్లకపోతే స్లాట్ రద్దు అయ్యి మళ్ళీ కొత్త స్లాట్ బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి రైతన్నంగాన్ని ఇబ్బంది పెట్టే విధంగా ఉందన్నారు. నెట్వర్క్ సరిగ్గా లేని పరిస్థితుల్లో ఈ యాప్ పని చేయదని అన్నారు. రైతులకు రక్షణ గోడగా నిలుస్తామన్న కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యం పేరిట అమెరికాతో ఒప్పందం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతి చేసుకుంటే భారతీయ వ్యవసాయ రంగం నష్టపోవటం జరుగుతుందని, దీన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు జరిగి ఆహార పంటలు దిగుమతి చేసుకోవడం అంటే దేశంలోని ప్రజలను వ్యవసాయ రంగానికి దూరం చేసినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బొల్లి సాయిబాబు, చేలికాని వెంకన్న, ముర్రం వెంకటేష్, కాక కామయ్య, గుత్తుల జై బాబు, ఖాదర్ బాబు, వేల్పుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ అక్టోబర్ 27(లోకల్ గైడ్):ప్రభుత్వం సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు సోమవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేద బాలికల వివాహం సమయంలో తల్లిదండ్రులపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి,తహసీల్దార్ పులి రాజు ,ఎంపీడీవో , ఆర్ఐ అంబిక మాజీ జెడ్పిటిసి మొహమ్మద్ రబ్బాని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గౌస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు, సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, ఎండి జహీర్ ఎండి ఉస్మాన్ కోట్ల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం -13 లక్షలు తిరిగి ఇవ్వకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న కాసిరెడ్డి పురుషోత్తం రెడ్డి



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హుడా కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. కాసిరెడ్డి పూరుషోత్తం రెడ్డి (వయసు సుమారు 50) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఫిర్యాదుదారుడు కాసిరెడ్డి హరినాథ్ రెడ్డి (23) ఇచ్చిన వివరాల ప్రకారం, అక్టోబర్ 26వ తేదీ సాయంత్రం 5.31 గంటలకు తన తండ్రి ఉరేసుకుని చనిపోయారని తన బావమరిది ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఆయనకు108 అంబులెన్స్ సిబ్బంది ఇప్పటికే మృతదేహాన్ని ఫ్యాన్ నుంచి విప్పి మంచంపై ఉంచినట్లు తెలిసింది. సుమారు ఏడు సంవత్సరాల క్రితం పూరుషోత్తం రెడ్డి కేరళకు చెందిన జైకుమార్ సంతోమ్మ రాజన్ బాబు (ఫోన్: 9052567199) వద్ద డ్రైవర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయనకు 13 లక్షలు అప్పుగా ఇచ్చారు. కానీ జైకుమార్ ఆ డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో, పూరుషోత్తం రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఆ డబ్బును ఆయన ఇతరుల వద్ద అప్పుగా తీసుకుని ఇచ్చినట్లు తన కుమారుడికి చెప్పేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మూడు నెలల క్రితం జైకుమార్ వద్ద ఉద్యోగం మానేసి హైదరాబాద్ హుడా కాలనీలో నివాసం ఏర్పాటు చేసుకున్న ఆయన కొత్తగా డ్రైవింగ్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి కారణంగా ఈ దారుణ చర్యకు పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ గోల్డెన్ నంది అవార్డుల ప్రధానోత్సవం




జనగామ టౌన్ (లోకల్ గైడ్):-స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ గోల్డెన్ నంది అవార్డుల ప్రధానోత్సవంస్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గోల్డెన్ నంది అవార్డుల ప్రధానోత్సవం అక్టోబర్ 26న సత్యసాయి నిగమంలో ఘనంగా జరిగింది. 29 సంవత్సరాలుగా ప్రతిభావంతులైన సినీ, టీవీ మరియు యూట్యూబ్ కళాకారులను గౌరవిస్తూ గోల్డెన్ నంది అవార్డులను అందిస్తున్న స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ ఫౌండర్ చైర్మన్ శ్రీ కే.వై. గిరిరాజ్ నేతృత్వంలో ఈ సంవత్సరం కూడా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో శతాబ్ది సంస్థ అధినేత శ్రీనివాస్ రెడ్డి వాకృతి ఇన్ఫ్రా అధినేత శేషు కుమార్ ప్రత్యేక సహకారం అందించారు. ఈ సంవత్సర గోల్డెన్ నంది అవార్డుల వేడుకలో,




టీవీ సీరియల్‌లో ఉత్తమ నటనకు ( బెస్ట్ ఆక్ట్రె బెస్ట్ ఆక్టరెస్ ఇన్ సీరియల్) మరియు సామాజిక సేవలో విశిష్ట కృషికి ( బెస్ట్ సోషల్ ఆక్టివిటీస్ ) అవార్డులను అందుకున్నారు. ఈ గుర్తింపుకు ఎంతో ఆనందంగా, కృతజ్ఞతగా భావిస్తున్నారు. ఇలాంటి అవార్డులు కళాకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని సినీ ప్రముఖులు అజయ్ గోస్, సమీర్లు పేర్కొన్నారు.

## జడ్చర్లలో పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య



లోకల్ గైడ్ న్యూస్ మిడ్జిల్ (జడ్చర్ల), అక్టోబర్ 27(లోకల్ గైడ్): ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతోఉరేసుకుని పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకున్న ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకల్ మండలానికి చెందిన రాజశ్రీ(39) నారాయణపేటకు చెందిన శ్యాంసుందర్ను వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గా మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రాజశ్రీ తన ఇద్దరు పిల్లలతో కలిసి జడ్చర్లలో పట్టణంలోని మూడో వార్డులోని వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం ఇద్దరు పిల్లలను పాఠశాలకు పంపించిన రాజశ్రీ ఇంట్లోనే చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పాఠశాల నుండి ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు తమ తల్లి తలుపు తీయకపోవడంతో ఇంటి ఓనర్ కు చెప్పారు. ఈ తరుణంలో ఆయన కిటికీలో చూడగా రాజశ్రీ అప్పటికే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉంది. ఈ విషయాన్ని ఇంటి ఓనర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మల్లేష్ ఫ్యాన్ కు వేలాడుతున్న రాజశ్రీ మృతదేహాన్ని కిందకు దించారు. కాగా రాజశ్రీ ఎవరితోనో వీడియో కాల్ మాట్లాడినట్లు వాట్సాప్ లో చాట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే రాజశ్రీ ఆత్మహత్య చేసుకున్నాక ఎవరో ఇంటికి వచ్చి తలుపులు తట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు సమాచారం. రాజశ్రీ ఆత్మహత్యకు కారణం ఇల్లీగల్ ఎఫైర్ ఆ లేక మరేమైనా కారణాలు ఉన్నాయా? అసలు రాజశ్రీ ఇంటి తలుపులు కొట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లిపోయింది ఎవరు? అని పలువురు చర్చించుకుంటున్నారు. కాగా, రాజశ్రీ భర్త శ్యాంసుందర్ నారాయణపేట లో మెడికల్ షాప్ నడుపుతూ ఉంటాడని అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చి పోయేవాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసి ఫుటేజ్ తో పాటు రాజశ్రీ ఫోన్ వీడియో కాల్ చాటింగ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నారు. ఈ విషయం తెలిసిన మిడ్జిల్ మండలం ఎంపీడీవో తోపాటు కార్యాలయ సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెలుగముల గ్రామంలో విధులు నిర్వహిస్తూ అందరితో అన్యోన్యంగా ఉండే రాజశ్రీ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిన గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు

## చెల్లించని అప్పుతో ప్రాణం తీసుకున్న డ్రైవర్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ఏడేళ్లుగా అప్పు ఇచ్చిన డబ్బు తిరిగి రాక ఆర్థిక ఇబ్బందులు, మనస్తాపం భరించలేక ఓ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శేరిలింగంపల్లి పరిధిలోని చందానగర్ హుడా కాలనీలో చోటుచేసుకుంది. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుడా కాలనీ బీ3%-%72లో నివసిస్తున్న కాసిరెడ్డి హరినాథ్‌రెడ్డి (23) ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో తన ఆఫీసులో ఉన్న హరినాథ్‌రెడ్డికి తన మరిది బి.దినేశ్‌కుమార్‌రెడ్డి ఫోన్ చేసి, “నీ నాన్న పూరుషోత్తంరెడ్డి ఇంట్లో ఉరేసుకున్నాడు” అని తెలిపాడు. వెంటనే ఇంటికి చేరుకున్న హరినాథ్‌రెడ్డి, అప్పటికే 108 సిబ్బంది ఫ్యాన్ హుక్ నుండి శవాన్ని కిందికి దించి మంచంపై ఉంచినట్లు గమనించాడు. సుమారు ఏడు ఏళ్ల క్రితం పూరుషోత్తంరెడ్డి, కేరళకు చెందిన జైకుమార్ సంతోమ్మ రాజన్‌బాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఆ సమయంలో జైకుమార్‌కు రూ. 13 లక్షలు అప్పుగా ఇచ్చాడు. అయితే ఆ డబ్బు తిరిగి ఇవ్వకుండా జైకుమార్ తప్పించుకుంటూ వస్తున్నాడు. పలుమార్లు డబ్బు అడిగినా తిరిగి ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఆ డబ్బు కోసం పూరుషోత్తంరెడ్డి ఇతరుల వద్ద అప్పు తీసుకుని జైకుమార్‌కు ఇచ్చినట్లు కుటుంబసభ్యులకు చెప్పాడు. మూడు నెలల క్రితం జైకుమార్ వద్ద పని మానేసి హైదరాబాద్‌లోని హుడా కాలనీలో కొత్తగా నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ఉద్యోగం చూసుకుంటూ, తరువాత కుటుంబాన్ని ఇక్కడకు తరలించాలనే ఆలోచనలో ఉన్నాడు. అయితే డబ్బు తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా కుంగిపోయి చివరకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేహ దానంతో వైద్య విద్యార్థులకు వైద్య బోధన.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ లోని సమ్మయ్య నగర్ నివాసి గుమ్మడి రాజుల మధు సోమవారం రోజు న మరణించగా, వారి కుటుంబ సభ్యులు మేన మామలు చిట్యాల అంజయ్య, శ్రీనివాస్, స్వామి హేమలత సహకారంతో సమాజ హితం కోరి, తన దేహాన్ని వైద్య విద్యా నిమిత్తం, మెడికల్ కాలేజీకి దానం చేయుటకు అంగీకరించారు, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో దేహాన్ని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య కి అప్పగించానైనది అన్నారు,ఆనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ శశికాంత్, అనాటమీ విద్యార్థులు , సిబ్బంది ప్రేమ్ కుమార్ యాదగిరి, ప్రణయ్ పార్థివ దేహాన్ని అనాటమీ విభాగానికి తరలించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ... శరీర దానం వల్ల వైద్య విద్యార్థుల శాస్త్ర పరిశోధనకు, సర్జరీ నేర్చుకోవడానికి, వైద్య విద్య నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. శరీర దానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉద్యోగుల సంగం నాయకుడు జిల్లాపల్లీ సుధాకర్ త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. తదుపరివివరాలకు సెల్ నంబర్ల ను 8790548706, 9490133650, సంప్రదించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, రవి, బిక్షపతి, మహేందర్, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ,, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఏ రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి హనుమకొండ జిల్లా ఉపా అధ్యక్షులు కే నర్సింహా రాములు పాల్గొన్నారు.

## ముగిసిన మద్యం దుకాణాల లక్కీ డ్రా...

1వేయి712 దరఖాస్తులు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలో నూతన మద్యం పాలసీ 2025-2027 మద్యం పాలసీ ద్వారా నిర్వహించిన మద్యం దుకాణాల లక్కీ డ్రా సోమవారం జిల్లా కేంద్రంలో ఉత్కంఠ భరితంగా కొనసాగింది. జిల్లా కేంద్రంలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ లోని పివిఆర్ గార్డెన్స్ లో ఆబ్కారీ మద్యపాన నిషేధ శాఖ సూపరింటెండెంట్ నందగోపాల్ అధ్యక్షతన లబ్ధిదారుల నడుమ లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరై మద్యం దుకాణాల లక్కీ డ్రా ప్రారంభించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా,పూర్తి పకడ్బందీ నిబంధనలు పాటిస్తు మద్యం దుకాణాలకై లక్కీ డ్రా టోకెన్లను చూపించి వీడియో చిత్రీకరణ ద్వారా నిర్వహించారు. జిల్లాలోని 73షాపులకు1వేయి712 దరఖాస్తులు వచ్చినట్లు ఆబ్కారి శాఖ అధికారులు తెలిపారు. దరఖాస్తు దారులకు సమావేశంలో టోకెన్లు చూపిస్తు లక్కీ డ్రాను ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎసిపి ప్రకాష్,ఆబ్కారీ శాఖ,పలునియోజకవర్గాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోడలి వేధింపులతో మృతి చెందిన ఐటీ ఉద్యోగి శ్రీనివాస్ రావు

-చందానగర్ పోలీస్ లకు తల్లి ఫిర్యాదు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐటీ ఉద్యోగి కన్నెగుండ్ల శ్రీనివాసరావు (46) అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి కన్నెగుండ్ల కమలమ్మ చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదులో నా కుమారుడు తన భార్య జ్యోతితో కొంతకాలంగా కుటుంబ సమస్యలు ఎదుర్కొంటూ మానసిక వేధింపులకు గురయ్యాడు. ఆస్తులు తన పేరుతో రాయమని ఒత్తిడి చేయడంతో పాటు ఇంటికి రావద్దని నిరోధించింది. పలుమార్లు పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. చివరకు ఒత్తిడికి గురై కుమారుడు దురదృష్టకర నిర్ణయం తీసుకుని బిల్డింగ్ పై నుండి ఆత్మహత్య చేసుకున్నాడు అని పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
మంగళవారం -28- అక్టోబర్,- 2025

## మహిళా ఉపాధ్యాయురాలు పై కానిస్టేబుల్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

పిఎస్ హెచ్ఎంఎ రాష్ట్రకార్యదర్శి సాతాల నరసయ్య



జగిత్యాల. జిల్లా.మెట్ పల్లి మండలం..మెట్ పల్లి మండలం.. వనపర్తి జిల్లా, రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఓ ప్రధానోపాధ్యాయినిపై కానిస్టేబుల్ దాడి చేశాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఒక అభ్యర్థి విషయంలో ఆయన చదివిన పాఠశాలలో వివ రాలు సేకరించడానికి ప్రత్యేక పోలీసు అధికారి శనివారం సాయంత్రం పాఠశాలకు వెళ్లారు. పోలీసు అడిగిన వివరాల మేరకు రికార్డులు పరిశీలించగా సదరు అభ్యర్థి రెండో తరగతి వరకే అక్కడ చదివాడని ప్రధానోపాధ్యాయిని తెలిపారు. ఆయన 5వ తరగతి వరకు ఇక్కడే చదివాడని, బోనాఫైడ్ ఇవ్వాలని ఆయన డిమాండు చేశాడు. అందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్యన గొడవ ప్రారంభమైంది. కానిస్టేబుల్ స్టేషన్ కు వెళ్లి మహిళ, పురుష కానిస్టేబుళ్లను పాఠశాలకు తీసుకొచ్చారు. మళ్లీ వారి మధ్య గొడవ జరిగింది. ఈ తరుణంలో కానిస్టేబుల్ మహిళా హెచ్ఎంపై చేయి చేసుకున్నాడు. సామాన్య ప్రజల నుండి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలను రక్షించవలసిన పోలీసులే విద్యనేర్పిన గురువుల పైన దాడి చేయడానికి, హేయమైన చర్య.శాంతిభద్రతలు కాపాడే పోలీసులే దొంగ సర్టిఫికెట్ ఇవ్వనందుకు ఒక మహిళా హెడ్మాస్టర్ పైన అన్యాయంగా, దాడి చేయడాన్ని రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది.ఇటువంటి సంఘటలు పునరావృతం కాకుండా తెలంగాణ పోలీస్ ఉన్నత అధికారులు, ప్రభుత్వం దాడిచేసిన పోలీస్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



రామగుండం పాలకుర్తి, అంతర్గాం మండలాలలో పాలకుర్తి, మద్దిర్యాల, పొట్యాల గ్రామంలో శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాగూర్ తో మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ పాలకుర్తి, అంతర్గాం మండల కేంద్రం లోని పాలకుర్తి, మద్దిర్యాల, పొట్యాల గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఈ సోమవారం రోజున ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగే విధంగా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. అలాగే, అంతర్గాం, పాలకుర్తి మండల ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా పేరు తెచ్చుకోవాలంటే రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడిలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, అంతర్గాం మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు, సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం ఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక.. డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...



జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల విరూపాక్షి గార్డెన్ లో ఏ 4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహణ.ఏ 4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో మొత్తం 71 మద్యం



దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో ఎస్సీ సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు.ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి... అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత..



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మిషన్ పరివర్తన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం....




జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మహిళా అభివృద్ధి , సోషల్ రెసిడెన్షియల్ గర్ల్స్ కళాశాలలో మరియు ఆల్ ఫోర్స్ కాలేజీ, ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యసనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధిక ప్రతిజ్ఞ చేయించారు. మిషన్ పరివర్తన మరియు నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు



పై పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ గంజాయి మొదలగు మత్తు పదార్థాలు ఉపయోగించడం వలన జరిగే దుష్ప్రభావాలు మరియు వాటి వలన కలిగే పర్యవసానాల గురించి పిల్లలకు వివరించారు. అంతేకాకుండా పిల్లలకు వారి యొక్క భవిష్యత్తు ప్రణాళికలను రచించుకునే ముఖ్యమైన ఇంటర్మీడియట్ స్టేజ్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత, కళాశాల ప్రిన్సిపల్ నరేష్, మరియు సంక్షేమ శాఖ సిబ్బంది మనోజ్, సూపర్వైజర్లు కవితరాణి, స్వరూప ,నిర్మల, సఖి సెక్టర్ శారద, కాలేజీ ఐసిపిఎస్ ఇండియా అన్నపూర్ణ, శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సునీత, కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కూన గోవర్ధన్

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం.. మెట్ పల్లి:-




మెట్ పల్లి మండలం మెట్లచిట్టాపూర్, ఆత్మనగర్, ఏ ఎస్ ర్.తండా,ఆత్మకూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ .అనంతరం కూన గోవర్ధన్ మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, ఎ పి ఎం.అశోక్, టీ . సి.శ్రీనివాస్ మరియు ఆర్ఐ ఉమేష్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు ప్రణవ్ సమస్యల పరిష్కారనికి కృషి..వొడితల ప్రణవ్.

:గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరి ష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా



ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమ వారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామా ల్లోని లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి అని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుస రించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలి చిందని,పదేళ్లనుండి ఎదురు చూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చా యని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్, మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభు త్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిం దని ఇది జనాల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని కోరారు.కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొద టి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో



హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా... మహిళలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి...

మహిళా హక్కులను కాపాడాలి.....




రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి..

సత్తుపల్లి ఐద్వా డివిజన్ మహాసభ సత్తుపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల భవనం నుండి కల్పతరు సెంటర్ వరకు ర్యాలీ కళాభారతి వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొండపల్లి దుర్గాదేవి నగర్ లో జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకురాలు ఎన్ హైమావతి చేశారు. ఈ సభలో అమరవీరులు మల్లు స్వరాజ్యం ,చిట్యాల ఐలమ్మ ,కొండపల్లి దుర్గాదేవి కి ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు అధ్యక్ష వర్గంగా పాకాల పాటి ఝాన్సీ, జాజిరి జ్యోతి వ్యవహరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వారాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి



మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారు మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నారు.ప్రతి ఒక్కరికి రెండు లక్షల డ్వాక్రా రుణం తీసుకోవడం జరుగుతుంది.అలాగే 33 లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవని అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలో అందరికీ అందుబాటులోనికి తీసుకురావాలని 33% రిజర్వేషన్ అమలు పరచాలని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని మహిళల పైన హింసకు కారణమైన మద్యాన్ని నిషేధించాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వలన మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కేరళలోని కుటుంబ శ్రీ పథకం కింద ప్రభుత్వమే మైక్రో ఫైనాన్స్ సంస్థల పైన చర్యలు తీసుకుంటుందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవాలన్నారు మహిళా హక్కుల సాధనకై మహిళలందరూ చైతన్యవంతంగా ఐక్యంగా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పద్మ,జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఆరుగారంటీలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావి అమలు చేయడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళాభివృద్ధిని అణిచివేసి తిరోగ మనం వైపు తీసుకెళ్తుందని దాని వలన మహిళా హక్కులకు భంగం కలిగిస్తున్నారని అలాగే కులాల మధ్య మతాల మధ్య విభేదాలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను కాలా రాస్తుందని అన్నారు ఈ సందర్భంగా 21 మందితో నూతన డివిజన్ కమిటీ ఎన్నికయింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ సునీత,శిలం కరుణ, గుడిమెట్ల రజిత,తన్నీరు కృష్ణవేణి,చెరుకు రత్నకుమారి మిట్టపల్లి నాగమణి రాణి, రుద్రమదేవి తదితరు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వన సంరక్షణ సమితి సభ్యులకు ట్రాక్టర్ పంపిణీ.....



## జిల్లా ఐఎఫ్ఎస్ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్....

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మట్ట రాగమయి...

:జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐ ఎఫ్ ఎస్ ఆధ్వర్యంలో, సత్తుపల్లి మండలంలోని నీలాద్రి అర్బన్ పార్క్ వద్ద చంద్రాయపాలెం వన సమరక్షణ సమితి (వి ఎస్ ఎస్) సభ్యులకు రూ. 11 లక్షల విలువైన ట్రాక్టర్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మట్టా రఘమాయి, ట్రాక్టర్‌ను సమితి సభ్యులు రజినీ సురేష్ కుమార్,పండ్ల బాబులకు అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూవన సమరక్షణ సమితులు అటవీ పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వన వనరులను సమాజం పర్యావరణ అభ్యున్నతికి వినియోగించుకోవాలి. సమితి సభ్యుల అభివృద్ధికి ప్రభుత్వం, అటవీ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటామని. ప్రతి సభ్యుడు మరింత చెలిమిగా, నిబద్ధతతో పనిచేయాలి, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ తమ సందేశం ద్వారావన సమరక్షణ సమితులు అటవీ సంరక్షణలో



చేస్తున్న సేవలు ప్రశంసనీయం.మీ కృషితో గ్రామాలు పచ్చగా, సమృద్ధిగా మారాలని ఆకాంక్షిస్తుశుభాకాంక్షలు తెలిపారు.వన సమరక్షణ సమితి సభ్యుల భవిష్యత్ అభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల విస్తరణ కోసం అటవీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది.సభ్యుల అంకితభావం ప్రశంసనీయం. ట్రాక్టర్ అందుబాటులోకి రావడం వల్ల సమితి బలోపేతం కావడంతో పాటు, సభ్యుల జీవనోపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయి.ఈ కార్యక్రమంలో అటవీ విభాగ అధికారి వడపల్లి మంజుల, అటవీ రేంజ్ అధికారులు పి. స్నేహలత, జి. ఉమా, డీఆర్ఓ ఎం.ఆర్.పి. రావు, ఎఫ్ఎస్‌వోలు నాగరాజు, అరుణ్ కుమార్, కొండారెడ్డి, భాస్కర్, రమేష్, వేణుమాధవ్, అలాగే బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంపేటలో కేంద్ర నిధులతో వేసిన బోరు బావి ప్రారంభం



శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి వేయించిన బోరుబావిని పంచాయతీ కార్యదర్శి సుమన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి ఎంపీ నిధుల నుండి బోరు వేయించడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామస్థుల అవసరానికి కోరగానే బోరు బావి వేయించినటువంటి మంత్రికి గ్రామస్తులు, బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసరపు నరేందర్ రాసమల్ల శ్రీనివాస్, గోపి శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, ఆడెపు శ్రీధర్, కారంకంటి కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు మేరుగు శ్రీనివాస్, బొజ్జ రాజయ్య, మేరుగు సురేష్, మేరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన

ప్రకృతి వైద్యం ఆయుర్వేదం

మన పూర్వ వైద్య సంప్రదాయం డాక్టర్ శరణ్య యాదవ్




రామగిరి: సెంటినరీకాలని లో డాక్టర్ శరణ్య నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్‌లో రెండు రోజుల పాటు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత నాచురోపతి, ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఉచితంగా చికిత్సలు చేసి, మందులు కూడా అందించారు. ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ శిబిరం విజయవంతంగా పూర్తయింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా ఆహ్వానాన్ని మన్నించి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్, వారి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపి సన్మానం చేయడం జరిగినది. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్ మా%౫

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన యస్. సురుణ ఆదర్శ గౌడ్





:చిన్నంబావి మండల నూతన ఎంపీడీవోగా యస్. సురుణ ఆదర్శ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయంలో జీఎస్టీ విభాగంలో ఉద్యోగం చేస్తూ, గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై, గ్రూప్-1 పరీక్ష ద్వారా ఎంపీడీవో హోదా సాధించిన ఆయనకు ఇది తొలి పోస్టింగ్. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురుణ ఆదర్శ గౌడ్ మాట్లాడుతూ, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.స్థానిక అధికారులు, సిబ్బంది, నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

## వీధి కుక్కల బారి నుండి రక్షించండి.... యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు...




:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని యువ సబర్మతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి కుక్కలు సంఖ్య పెరిగిపోయింది. వాటి వలన వీధులలో తిరుగుతూ చిన్న పెద్ద తేడా లేకుండా చాలామందికి కుక్క కాటు గాయాలు అయ్యాయి. దాంతో ప్రజలకు ఆనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కుక్క కాటు గాయాల వల్ల కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భాలు ఉన్నాయి. మరియు స్కూల్ పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు అని ప్రజలకు కుక్కల బారి నుండి కాపాడి ,వాటిని మండల ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ వారి సహకారంతో వాటికి టీకాలు వేయాలని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం సందడి

విద్యార్థులకు పోలీస్ పరికరాల పరిచయం

ఏసీపీ మాధవి సైబర్ అవగాహన పాఠం

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో




ఓపెన్ హౌస్ కార్యక్రమం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ వినియోగించే వివిధ పరికరాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, విద్యార్థుల్లో వివిధ రకాల నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.అమరవీరుల వారోత్సవాల భాగంగా మంగళవారం ఉదయం 6 గంటలకు సైకిల్ ర్యాలీ హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి రాజపల్లి మీదుగా హుజూరాబాద్ చౌరస్తా వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 30న పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నామని, ప్రజలందరూ పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.ఈ రక్తదాన శిబిరానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరవనున్నారని తెలిపారు. కార్యక్రమంలో హుజురాబాద్ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, సైదాపూర్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## భవ్యశ్రీని సన్మానించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...



:అశ్వారావుపేట పట్టణానికి చెందిన కేశిబోయిన వీరాంజనేయులు-రమాదేవి దంపతుల కుమార్తె, చదరంగంలో ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయికి ఎంపికైన భవ్యశ్రీ లక్ష్మిని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవ్యశ్రీ వంటి



ప్రతిభావంతులు మా ప్రాంతానికి చెందిన విద్యార్థి అవ్వడం మనకు ఎంతో గర్వకారణం. నేషనల్ స్థాయిలో ఆమె పోటీలకు స్పాన్సర్లను నేను స్వయంగా ఏర్పాటు చేస్తాను అన్నారు. ప్రోత్సాహక ధనంగా 5,000 రూపాయలు అందజేసి, చదరంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాను అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. కాసేపు కుటుంబ సభ్యులతో కూర్చుని మాట్లాడుతూ ఇంకా ఎంతో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. సన్మాన కార్యక్రమంలో భవ్యశ్రీ కుటుంబ సభ్యులు, స్నేహితులు నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు రైతులకు జీతగాళ్లు

బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని కన్నెపల్లి మండలంలోని

రెవెన్యూ అధికారులు

సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6 (2) ప్రకారం సమాచారం ఎందుకు కోరుతున్నారో ఏ అధికారులకు కారణాలు చెప్పక్కర్లేదు




కాసిపేట్ మంచిర్యాల జిల్లాలోని కసిపేట్ మండలంలోని అదే గ్రామానికి గొమస కళ్యాణ్ తన భూమి సమస్యపై భగవంతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పవర్ఫుల్ ఆయుధం ఆర్టిఐ చట్టం ను అనుసరించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మరియు కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో ఆర్టిఐ దరఖాస్తు పెట్టుకోగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి కన్నెపల్లి మండలంలోని తహిసిల్దార్ అధికారికి ఆర్టిఐ దరఖాస్తుదారుడు. కోరిన పూర్తి సమాచారం ఇవ్వాలని లెటర్ పోయిన కూడా పట్టించుకోని రెవెన్యూ అధికారులు ఒక నెల గడిచిన కూడా సమాచారం ఇవ్వని కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఎందుకంటే ఆర్టిఐ దరఖాస్తుదారులకు తప్పుడు సమాచారం ఇస్తే ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రింట్ మీడియాలో తమ సినిమా కనబడుతుందని భయపడి సమాచారం ఇవ్వని అధికారులు వివరాల్లోకి వెళ్తే కాస్పేట్ మండలంలోని అదే గ్రామానికి చెందిన గొమాస కళ్యాణ్ తన తాత భూమి మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ శివారులోని సర్వే నంబర్ (52) లో 12 ఎకరాల 60 సెంట్ల భూమి ఉండేది. ఆ సర్వే నెంబర్ల మీద ఈ పట్టాను ఏ విధంగా మార్పిడి జరిగినది. ఈ పట్ట మార్పిడి చేసేటప్పుడు ఎంతమంది నా కుటుంబ సభ్యులకు నోటీసులను జారీ చేసినారు. ఈ పట్ట మార్పిడి చేసేటప్పుడు ఎవరు సాక్షులు ఉన్నారు. భూ కబ్జాదారులు ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి పట్టాలను మారిపిడి చేసుకున్నారు అని కళ్యాణ్ అంటున్నారు . మా తాత భూమి అమ్మినప్పుడు ఆ బాండ్ పేపర్ మీద ఎంతమంది కొడుకులు సంతకాలు పెట్టినారు. వాటికి సంబంధించిన జిరాక్స్ కాపీలను ఇవ్వగలరు. ఇంకా కొన్ని అంశాలపై ఆర్టిఐ దరఖాస్తు పెట్టుకోగా ఈ సమాచారానికి ఉలుకు లేదు పలుకు లేదు కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న పిఐఓ అధికారికి వివరణ కొరకు చరావనిధార



దుర్గం శరత్ చంద్ర రిపోర్టర్ ఫోన్ చేయగా ఫోన్ లేపని పి ఐ ఓ అధికారి ఎందుకు అంటే తప్పుడు సమాచారం ఇస్తే కళ్యాణ్ కేసు పెడతాడు. అసంపూర్తిగా సమాచారం ఇస్తే ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రింట్ మీడియాలో తమ సినిమా కనపడుతుంది అని భయపడి సమాచారం ఇవ్వని కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారులు. ఇప్పటికైనా బెల్లంపెల్లి సబ్ కలెక్టర్ అధికారి స్పందించి కన్నెపల్లి మండలంలోని రెవెన్యూ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భూ బాధితుడు డిమాండ్ చేస్తున్నాడు. ముడుపులు తీసుకొని సెటిల్మెంట్లు చేసుకొని పట్టాలను మార్పిడి చేశారా లేకుంటే నీతి నిజాయితీగా ఉండి పట్టను మార్పిడి చేసి ఇచ్చినార భూకబ్జాదారులకు మీరు ఏ విధంగా పట్టా మార్పిడి చేసిన నాకు ఆర్టిఐ పూర్తి సమాచారం ఇవ్వండి మీ చరిత్రను చెప్తాను అని అంటున్న భూమిని కోల్పోయిన రైతు

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్..

పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన.

విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన.

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...



రామగుండం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా సోమవారం కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100 గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి



ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలి...

మాజీ ఎమ్మెల్యే మెచ్చాడిమాండ్...



అశ్వారావుపేట :అశ్వారావుపేట నియోజకవర్గంలో ఏ రహదారి చూసిన ప్రయాణం చెయ్యలి అంటే ప్రయాణికులు ఎన్నో ఇబ్బందుకు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు అవుతున్న ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చెయ్యలేదనడంలో ఎలాంటి ఆలోచన అవసరం లేదు. ఇంకా అసలు విషయానికి వస్తే ఎన్నో రోజుల నుండి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రహదారుల విషయంలో ఆందోళన చేస్తున్నప్పటికి పట్టించుకున్న పాపన పోలేదు. గుంతలు పడ్డ రోడ్డులకు మారమ్మత్తులు చేపట్టాలనే డిమాండ్ తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండల కేంద్రంలో నాయకులందరితో కలిసి గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి లేదని. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారని. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిదైనప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు, ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారని.




ఇటీవలే జగన్నాధపురం గ్రామంలోని బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన యువకులు ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక తమ సొంత ఖర్చులతో గ్రామం వరకు గుంతలు పూడ్చుకున్నారని. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరు పరిస్థితి మరి దారుణంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలుగా మా పరిస్థితి చెప్పుకోలేకుండా దారుణంగా ఉందని నిధులు లేక గ్రామాల్లో తిరగలేక పెళ్లికి, పేరంటానికి పోవుడు తప్ప చేసేది ఏం లేదనీ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే ఇటీవల బాధ పడ్డారని స్పష్టం చేశారు. వాటాలు పంచుకోవడం కొద్దిగా పక్కన పెట్టి వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

మంగళవారం - 28 - అక్టోబర్ - 2025

# మైక్రోసాఫ్ట్, ఆపిల్‌కు చెక్‌పెట్టేందుకు..
# ఆండ్రాయిడ్ ఓఎస్‌తో పీసీని తీసుకురానున్న గూగుల్..!




ప్రస్తుతం అందరికీ కంప్యూటర్లు అనగానే గుర్తుకు వచ్చేది మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్. స్మార్ట్ ఫోన్ అనగానే గుర్తుకు వచ్చేది ఆండ్రాయిడ్ ఓఎస్. మీరు ఆండ్రాయిడ్ ప్రియులైతే మీకో గుడ్‌న్యూస్. త్వరలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో నడిచే కంప్యూటర్లు రాబోతున్నాయి. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ ఆండ్రాయిడ్ పీసీని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించింది. అంటే ఇకపై మొబైల్ తరహా ఓఎస్ కంప్యూటర్, ల్యాప్‌టాప్‌ల్లో తీసుకురాబోతుందన్నమాట. వాస్తవానికి ప్రస్తుతం కంప్యూటర్ల ఓఎస్ విషయంలో మైక్రోసాఫ్ట్‌తో పాటు ఆపిల్ మ్యాక్ ఓఎస్ హవా కొనసాగుతున్నది. గూగుల్ క్రోమ్ ఓఎస్ పేరుతో ఆపరేటింగ్ సిస్టమ్‌ను తీసుకువచ్చేందుకు ప్రయత్నించినా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. తాజాగా ఈ రెండు దిగ్గజ సంస్థలకు పోటీ ఇచ్చేందుకు మరోసారి పీసీ ఓఎస్‌పై దృష్టి పెట్టి ఆండ్రాయిడ్ ఓఎస్‌పై పని చేస్తోంది. ఆండ్రాయిడ్, క్రోమ్ ఓఎస్‌లను విలీనం చేయనున్నది. ఈ విషయాన్ని హవాయిలో జరిగిన స్నాప్‌డ్రాగన్ సమ్మిట్‌లో గూగుల్ ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ రెండింటిని విలీనం చేయనున్నారని గతంలోనూ రూమర్స్ వినిపించాయి. క్వాల్కామ్ సీఈవో క్రిస్టియానో అమోన్‌తో సంభాషణల సందర్భంగా గూగుల్ ప్లాట్‌ఫారమ్, డివైజెస్ చీఫ్ రిక్ ఓస్టర్‌లో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. గతంలో తాము పీసీలు, స్మార్ట్‌ఫోన్ల కోసం పూర్తిగా వేర్వేరు వ్యవస్థలను తీసుకువచ్చాయని.. కానీ, రెండింటినీ విలీనం చేసేందుకు ఓ ప్రాజెక్ట్‌ను ప్రారంభించామన్నారు. తమ పీసీ, డెస్క్‌టాప్ కంప్యూటింగ్ సిస్టమ్‌లకు సాధారణమైన సాంకేతిక పునాదిని నిర్మిస్తున్నామని ఓస్టర్‌లో పేర్కొన్నారు. ఇది కొత్త దశ ఏఐని మరింత మెరుగుపరుస్తుందని ఓస్టర్‌లో తెలిపారు. ఏఐ జెమిని మోడల్, గూగుల్ అసిస్టెంట్, పీసీ స్పేస్‌లో మొత్తం డెవలపర్ కమ్యూనిటీని ఉపయోగించుకునే మరొక మార్గమని.. ప్రతి కంప్యూటింగ్ వర్గంలోని ప్రజలకు ఆండ్రాయిడ్ సేవలు అందించగల మరో మార్గమని తాను భావిస్తున్నాన్నారు. క్వాల్కామ్ సీఈవో క్రిస్టియాలో గూగుల్ ప్రాజెక్టును ప్రశంసిస్తూ అద్భుతమని పేర్కొన్నారు. తాను దాన్ని చూశానని.. మొబైల్, పీసీలను విలీనం చేయాలనే కలను నెరవేరుస్తుందన్నారు. గూగుల్ గతంలో క్రోమ్‌ఓఎస్, ఆండ్రాయిడ్‌లను ఒకే ప్లాట్‌ఫామ్‌లోకి విలీనం చేయాలని కోరుకుంటున్నట్లుగా గతంలో ప్రకటించింది. ఈ కొత్త ఆండ్రాయిడ్ పీసీ ప్రాజెక్ట్ ఆ దిశలో ప్రధాన అడుగు కావొచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా.. క్వాల్కమ్ మరో కీలక ప్రకటన చేసింది. త్వరలో కొత్త స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 చిప్‌సెట్‌ను తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిప్‌సెట్ వచ్చే ఏడాది అనేక హై-ఎండ్ ఆండ్రాయిడ్ ఫోన్లలో రానున్నది. షియోమి తన షియోమి 17 సిరీస్‌లో ఈ చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు ధ్రువీకరించింది. వన్ ప్లస్ 15, ఐక్యూ 15, రియల్ మీ 8 ప్రోమవంటి ఇతర డివైజ్‌లు సైతం ఇదే ప్రాసెస్‌తో వచ్చే అవకాశం ఉంది.




# భారతదేశంలోనే కాదు.. ఈ దేశాల్లోనూ వినాయకుడికి ఆలయాలు ఉన్నయ్..!

భారతదేశంలోని అతిపెద్ద పండుగలలో వినాయక చవితి ఒకటి. విజ్ఞానం, విజయం, అదృష్టానికి వినాయకుడు ఆదిదైవం. పనిలో అడ్డంకులను తొలగించి శ్రేయస్సు అందించే దేవుడిగా గణపతిని పూజిస్తారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను దేశ ప్రజలు ఎంతో వైభవంగా, ఉత్సాహంతో, భక్తితో జరుపుకుంటారు. కుల మతం భేదం లేకుండా హిందూవులతో పాటు ముస్లింలు కూడా కలిసిఉండి ఈ పండుగను జరుపుకుంటారు. వినాయక చవితి రోజున దేశంలోని ప్రముఖ గణేష్ ఆలయాలు అంగరంగ వైభవంగా అలంకరించబడతాయి. ఉదాహరణకి ముంబయిలోని సిద్ధివినాయక దేవాలయం, మహారాష్ట్రలోని అష్టవినాయక దేవాలయం, కేరళలోని మయూర్ మహాగణపతి దేవాలయం, గణేష్ టోక్ టెంపుల్ గంగ్‌టక్, తమిళనాడులోని పిళ్లయార్ టెంపుల్, ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం గణపయ్య, త్రినేత్ర గణేష్ రణతంబోర్ వంటి ఆలయాలు ప్రసిద్ధి పొందాయి. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా వినాయకుడిని దేవుడిగా పూజిస్తారు.

### పిళ్లయార్ టెంపుల్, శ్రీలంక

తమిళంలో వినాయకుడిని పిళ్లయార్ అంటారు. శ్రీలంకలో అరియాలై సిద్ధివినాయకర్ దేవాలయం, కటరగామ దేవాలయం ముఖ్యమైనవి. శ్రీలంక భక్తులతో పాటు భారతదేశం నుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తారు.

### సూర్యవినాయక దేవాలయం, నేపాల్

నేపాల్, భారతదేశానికి పక్కనే ఉన్న దేశం. అత్యధిక హిందువులు నివసించే దేశంలో భక్తపూర్ జిల్లా, ఖాట్మండు సరిహద్దులో సూర్యవినాయక దేవాలయం ఉంది. ఇది ఖాట్మండులోయిలోని నాలుగు ప్రసిద్ధ గణేశ దేవాలయాలలో ఒకటి. జలవినాయక గణేష దేవాలయం కూడా ఇక్కడ ప్రాచుర్యం పొందింది.

### సితి వినాయగర్ టెంపుల్, మలేషియా

మలేషియాలోని సెలంగోర్‌లోని పెటాలింగ్ సమీపంలో ఈ ఆలయం ఉంది. పీజే పిళ్లైయార్ దేవాలయం అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా తమిళ ప్రజలు ఎక్కువగా పూజలకు వస్తారు.

### గణేశ దేవాలయం, థాయిలాండ్

ఇక్కడ గణేశుడి విగ్రహాలు చాలానే ఉన్నాయి. హువాయ్ క్వాంగ్ స్క్వేర్‌లోని గణేశ దేవాలయం ప్రముఖమైంది.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేశ విగ్రహం కూడా ఇక్కడ ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు ఈ విగ్రహాన్ని దర్శించేందుకు వస్తారు.



### సెల్వవినాయకర్, నెదర్లాండ్స్

డెన్ హెల్డర్‌లో ఉన్న శ్రీ వరతరాజ సెల్వవినాయకర్ ఆలయం యూరోప్‌లో ప్రసిద్ధి చెందింది. 1991లో శ్రీలంక నుంచి వచ్చిన తమిళులు దీన్ని నిర్మించారు. హిందూయిజం ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేందుకు ఈ ఆలయం సేవలందిస్తోంది.

### బ్రహ్మ వినాయకుడు, మయన్మార్

హిందూ విశ్వాసం ప్రకారం వినాయకుడు మొదటి పూజలందుకునే దేవుడు. కానీ, మయన్మార్‌లో గణేషుడిని బ్రహ్మదేవుడిగా భావిస్తారు. ఈ దేశంలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

### ఇండోనేషియాలో ఆలయాలు..





ఇండోనేషియా ముస్లిం దేశం. ముస్లిం దేశమైనప్పటికీ గణపతిని ఇక్కడ గౌరవిస్తారు. బాలి దీవిలో అనేక గణపతి ఆలయాలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థ, నిర్మాణ సంస్థల్లో వినాయక విగ్రహాలు ఉంటాయి. ఇండోనేషియా కరెన్సీ నోటుపై కూడా గణపతి బొమ్మ ఉంది. ఇక్కడ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

### మహావల్లభ వినాయక దేవాలయం, అమెరికా

అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో వినాయక ఆలయం ఉంది. మహావల్లభ వినాయక దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని ఫ్లషింగ్ టెంపుల్‌గా పిలుస్తుంటారు. ఈ దేశంలోనూ అనేక ప్రదేశాల్లో దేవాలయాలు సైతం ఉన్నాయి.

# గంటకు 2.21లక్షల కిలోమీటర్ల వేగంతో అట్లాస్ తోకచుక్క ప్రయాణం.. నాసా ఏం చెప్పిందంటే..?



సౌరకుటుంబం ఆవల నుంచి వేగంగా దూసుకువస్తున్న '3ఐ/అట్లాస్ అనే తోకచుక్కతో భూమికి ఎలాంటి ప్రమాదం లేదని నాసా స్పష్టం చేసింది. సెకనుకు 61 కిలోమీటర్ల (అంటే గంటకు సుమారు 2.21 లక్షల కిలోమీటర్ల వేగం) అసాధారణ వేగంతో ఈ తోక చుక్క ప్రయాణిస్తుంది. ప్రస్తుతం ఈ తోకచుక్క కదలికలను నిరంతరం గమనిస్తున్నామని.. దాంతో భూమికి ఎలాంటి ప్రమాదం ఉండబోదని పేర్కొంది. మన సౌర వ్యవస్థకు చెందని ఖగోళ వస్తువులను గుర్తించడం ఇది మూడోసారి. గతంలో 2017లో 'ఔమువాముచా', 2019లో '2ఐ/బోరిసోవ్'ని శాస్త్రవేత్తలు గుర్తించారు. తాజాగా అట్లాస్ తోకచుక్క సౌరకుటుంబం ఆవల నుంచి వస్తున్న మూడో అతిథిగా పేరుకుంటున్నారు. దాని పేరులో 'ఐ' అక్షరం 'ఇంటర్‌స్టెల్లార్'ని సూచిస్తున్నది. ఈ తోకచుక్కను తొలిసారిగా ఈ ఏడాది జులై 1న చిలీలోని రియో హర్టాడోలో ఉన్న అట్లాస్ టెలిస్కోప్ ద్వారా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ తోకచుక్క సూర్యుడికి దగ్గరయ్యే కొద్దీ దీని వేగం మరింత పెరుగుతుంది నాసా పేర్కొంది. అక్టోబర్ 30 నాటికి ఇది సూర్యుడికి అత్యంత సమీపంగా.. అంటే సుమారు 21 కోట్ల కిలోమీటర్ల దూరానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇది అంగారక గ్రహ కక్ష్యకు కొద్దిగా లోపలి భాగంలో ఉంటుంది. భూమికి, ఈ తోకచుక్కకు మధ్య దూరం చాలా ఎక్కువగా ఉంటుందని నాసా క్లారిటీ ఇచ్చింది. ఈ తోకచుక్క భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు కూడా దాని దూరం సుమారు 27 కోట్ల కిలోమీటర్లు ఉంటుందని.. కాబట్టి భూమికి దీనివల్ల ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. హబుల్, జేమ్స్ వెబ్ వంటి శక్తిమంతమైన టెలిస్కోపుల ద్వారా దీని గమనాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. అక్టోబర్ చివరిలో సూర్యుడి దగ్గర నుంచి ప్రయాణించి, మార్చి 2026 నాటికి బృహస్పతిని దాటి తిరిగి మన సౌర వ్యవస్థ నుంచి శాశ్వతంగా దూరంగా వెళ్లిపోతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు.

# లివర్ క్యాన్సర్ ఎందుకు వస్తుంది..? ఇది ఉంటే కనిపించే లక్షణాలు.. తీసుకోవాల్సిన ఆహారాలు..!



ప్రపంచ వ్యాప్తంగా ఏటా అధిక శాతం మందిని కబలిస్తున్న ప్రధాన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఇది శరీరంలో అనేక భాగాలకు వస్తుంది. అలాగే లివర్‌కూ వ్యాప్తి చెందుతుంది. లివర్ క్యాన్సర్ అనేది ఒక తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధి. ఈ వ్యాధి వచ్చిన వారిలో లివర్ కణాలు డ్యామేజ్ అవుతాయి. దీంతో పలు తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను గమనిస్తే లివర్ క్యాన్సర్ ఉన్నట్లు ముందుగానే గుర్తించవచ్చు. దీంతో చికిత్స తీసుకుని లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. దీని వల్ల ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లివర్ క్యాన్సర్ ఉన్నవారిలో శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది.

### లివర్ క్యాన్సర్ లక్షణాలు..

లివర్ క్యాన్సర్ ప్రారంభంలో ఉన్నా కొందరిలో పలు లక్షణాల కనిపిస్తాయి. ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోతుంటారు. ఆకలి ఉండదు. కాస్త తిన్నా కూడా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం సహించదు. కడుపులో నొప్పిగా ఉంటుంది. వికారంగా ఉంటుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. పచ్చ కామెర్లు వస్తాయి. అవి ఎన్ని రోజులు ఉన్నా కూడా తగ్గవు. పొట్ట మొత్తం ఉబ్బిపోయి కనిపిస్తుంది. చిన్న పనిచేసినా తీవ్రమైన అలసటగా అనిపిస్తుంది. నీరసంగా ఉంటారు. మూత్రం ముదురు రంగులో వస్తుంది. చిన్నపాటి దెబ్బ తగిలినా సులభంగా రక్తస్రావం అవుతుంది. చర్మం బాగా కందిపోయినట్లు అవుతుంది. ఇవన్నీ లివర్ క్యాన్సర్ వచ్చిందని తెలిపే లక్షణాలు.



### లివర్ క్యాన్సర్‌కు కారణాలు..

లివర్ క్యాన్సర్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. లివర్ సిర్రోసిస్ అనే సమస్య దీర్ఘకాలంగా ఉన్నవారికి, హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నా, మద్యం విపరీతంగా సేవిస్తున్నా, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ అనే సమస్య ఉన్నవారిలో, టైప్ 2 డయాబెటిస్ లేదా మెటబాలిక్ సిండ్రోమ్ అనే సమస్య ఉన్నవారిలో, ఫంగస్ ఇన్ఫెక్షన్లు దీర్ఘకాలంగా ఉంటే, స్థూలకాయం ఉన్నవారిలో, పొగ తాగేవారికి లివర్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే లివర్ క్యాన్సర్ అనేది జన్యు సంబంధ సమస్యలు లేదా వంశ పారంపర్య కారణాల వల్ల కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

లివర్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే కచ్చితంగా చికిత్స తీసుకోవాలి. వ్యాధి ప్రారంభ దశలో ఉంటే లక్షణాలను ముందుగానే గుర్తిస్తే చికిత్స తీసుకుని ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అయితే లివర్ క్యాన్సర్ వ్యాధి బారిన పడిన వారు లేదా వ్యాధి రావొద్దని కోరుకునే వారు, లివర్ సమస్యలు ఉన్నవారు ఆహారంలో మార్పులు చేసుకుంటే మంచిది. దీంతో వ్యాధి మరింత ముదరకుండా ఉంటుంది. వ్యాధి రాకుండా కూడా అడ్డుకోవచ్చు. కాఫీని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే లివర్‌కు ఎంతో మేలు చేస్తుంది. లివర్ కణాలు డ్యామేజ్ అవకుండా కాఫీ రక్షిస్తుంది. కాఫీలో ఉండే సమ్మేళనాలు లివర్‌ను రక్షిస్తాయి. లివర్‌లో కొవ్వు చేరకుండా చూస్తాయి. లివర్ వాపులను తగ్గిస్తాయి. ఓట్‌మీల్ ను తీసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది లివర్‌లోని కొవ్వును కరిగించి లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గ్రీన్ టీని కూడా రోజూ తాగవచ్చు. వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటున్నా మేలు జరుగుతుంది. బెర్రీలు, ద్రాక్ష, చేపలు, ఆకుకూరలు, బీట్ రూట్, పప్పు దినుసులు, తృణ ధాన్యాలను రోజూ తింటుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. లివర్ క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుంది.

# దూసుకెళ్తున్న అరట్టై.. నిజంగా ఇది వాట్సాప్ కిల్లర్ అవుతుందా!

ఇప్పుడు మెసేజ్‌లు చేయాలన్నా.. ఫొటోలు, వీడియోలు షేర్ చేయాలన్నా అందరూ వాడుతున్న యాప్ వాట్సాప్. మెట్రో సిటీల్లోని కార్పొరేట్ బిజినెస్‌ల నుంచి పల్లెటూళ్లలో పొలం పనులు చేసుకునే రైతన్నల దాకా వాట్సాప్‌నే వాడుతున్నారు. కానీ ఇప్పుడు ఈ వాట్సాప్‌నకు పోటీగా ఒక యాప్ విపరీతంగా క్రేజ్ తెచ్చుకుంటుంది. అదే 'అరట్టై యాప్'. కొద్దిరోజులుగా దీనికి యూత్‌లో విపరీతమైన క్రేజ్ వస్తోంది. అది ఎలా ఉందంటే.. రోజుకు 3వేల సైన్‌అప్స్ నుంచి ఒక్కసారిగా 3.5 లక్షలకు చేరింది. అంటే ఈ మెసేజింగ్ యాప్ ఇప్పుడు వంద రెట్ల వృద్ధి సాధించింది. అందుకే దీన్ని చాలామంది వాట్సాప్ కిల్లర్‌గా పిలుస్తున్నారు. మరీ యాప్‌నకు ఒక్కసారిగా ఎందుకింత క్రేజ్ వచ్చింది? ఈ యాప్ స్పెషాలిటీ ఏంటి ఇప్పుడు తెలుసుకుందాం..




### అసలు అరట్టై అంటే ఏంటి?

తిమిళంలో అరట్టై అంటే మాట్లాడుకోవడం అని అర్థం. వ్యక్తిగత మెసేజ్‌లతో పాటు గ్రూప్‌చాట్, ఆడియో, వీడియో కాల్స్ షేర్ చేసుకోవడం కోసం ఈ యాప్‌ను తీసుకొచ్చారు. జోహో కార్పొరేషన్ ఈ యాప్‌ను రూపొందించింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానం ఉపయోగించుకుని ఈ యాప్‌ను తయారుచేశారు.

### ఒక్కసారిగా ఎందుకు క్రేజ్ వచ్చింది?

నిజానికి ఈ యాప్ 2021లోనే విడుదలైంది. కానీ రీసెంట్‌గా ఈ యాప్‌నకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనికి స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునివ్వడం ఒక కారణంగా చెప్పొచ్చు. స్వదేశీ డిజిటల్ సొల్యూషన్స్‌ను వాడాలని ఆయన పిలుపునిచ్చిన తర్వాత క్రేజ్ వచ్చిన యాప్‌ల్లో అరట్టైనే నంబర్‌వన్ పొజిషన్‌లోకి వచ్చింది. ఈ యాప్ సోషల్‌మీడియాలోనూ తెగ వైరల్‌గా మారింది. దీంతో కేవలం మూడు రోజుల్లోనే ఈ యాప్‌లో సైన్‌అప్ అయ్యే యూజర్ల సంఖ్యలో 100 శాతం వృద్ధి వచ్చింది. అంతకుముందు రోజుకు 3వేల సైన్‌అప్‌లు ఉండగా.. ఆ తర్వాత 3.5లక్షలకు చేరింది. ఈ విషయాన్ని అరట్టై యాప్ కో ఫౌండర్ శ్రీధర్ వెంబు స్వయంగా తన ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో వెల్లడించారు. ఈ గ్రోత్ మరో 100 రెట్లు పెరిగినా సరే సరిపోయేలా సర్వర్లను ఎక్స్‌పాండ్ చేస్తున్నామని తెలిపారు.

### ఈ యాప్ ఫీచర్స్ ఏంటి?

వాట్సాప్ యాప్‌తో పోలిస్తే అరట్టైలో కొత్త ఫీచర్లు ఏమీ లేవు. కాకపోతే యూజర్లకు కావాల్సిన ప్రధాన ఫీచర్లు అయినా టెక్ట్స్, మీడియా ఫైల్ షేరింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. అలాగే ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే సదుపాయం కలదు. స్టోరీస్ కూడా పోస్టు చేసుకోవచ్చు. ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ డివైజ్‌లలో దీన్ని లాగిన్ చేసుకోవచ్చు. డెస్క్‌టాప్ యాప్స్, ఆండ్రాయిడ్ టీవీ ఇంటిగ్రేషన్ కలదు. ఇక యాప్ క్రియేటర్స్‌కు, బిజినెస్ కంపెనీలకు మంచి ఉపయోగకరమనే చెప్పొచ్చు. తమ ఛానల్ల ద్వారా అప్‌డేట్స్ షేర్ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో కల్పించారు. ఈ యాప్‌కు మొగ్గు చూపడానికి మరో కారణం ప్రైవసీ. ఇందులో యూజర్ డేటాను మానిటైజ్ చేయబోమని జోహో కంపెనీ చెప్పడం యూజర్లను తెగ ఆకట్టుకుంటుంది.

### వాట్సాప్‌నకు ప్రత్యామ్నాయం అవుతుందా?

అరట్టై యాప్‌నకు వస్తున్న క్రేజ్ చూసి చాలామంది దీన్ని వాట్సాప్ కిల్లర్‌గా పిలుస్తున్నారు. కానీ 500 మిలియన్‌లకు పైగా యూజర్లు ఉన్న వాట్సాప్‌నకు అరట్టై ఛాలెంజ్ ఇవ్వడం అంత సులువైన విషయం కాదని టెక్ నిపుణులు చెబుతున్నారు. రీసెంట్‌గా ఈ యాప్‌నకు పెరుగుతున్న యూజర్లతో సర్వర్లు మెయింటైన్ చేయడమే ఈ జోహో కంపెనీకి కష్టంగా మారింది. దీనివల్ల ఓటీపీలు ఆలస్యంగా రావడం, కాంటాక్ట్‌లు సింకింగ్ కాకపోవడం, కాల్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు ఎదురయ్యాయి. దీన్ని జోహో కూడా అంగీకరించింది. ఆ సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపింది. ఇక అరట్టై యాప్‌ను కొత్త ఫీచర్లతో నవంబర్‌లో మళ్లీ రిలీజ్ చేయాలని అనుకుంది. కానీ ఇప్పుడొచ్చిన బూమ్‌తో సర్వర్లను బలోపేతం చేయడంపైనే కంపెనీ దృష్టిసారించింది. ఈ సమస్యలు అన్నింటినీ పరిష్కరించి, ఎప్పటికప్పుడు అప్‌డేట్లు, కొత్త ఫీచర్లు చేర్చుకుంటూ వెళ్తే కచ్చితంగా వాట్సాప్‌నకు ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉందని టెక్ నిపుణులు చెబుతున్నారు.






Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal,Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499